
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 05 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 04/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం..!!



## వాళ్లను పంపేందుకు...
# ముహూర్తం కావాలా..?

### అస్సాం ప్రభుత్వంపై సుప్రీం సీరియస్

- భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది
- అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి

అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారివారి దేశాలకు వెనక్కి పంపుతుంటే.. భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. అక్రమంగా భారత్‌లో చొరబడి నివసిస్తున్నవారిని వెనక్కి పంపకుండా కాలయాపన చేస్తున్న అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారివారి దేశాలకు వెనక్కి పంపుతుంటే.. భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. అక్రమంగా భారత్‌లో చొరబడి నివసిస్తున్నవారిని వెనక్కి పంపకుండా కాలయాపన చేస్తున్న అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉంటున్నవారితో పాటు అక్రమ మార్గాల్లో ఆ దేశంలోకి చొరబడి స్థానిక అమెరికన్ల అవకాశాలను కొల్లగొడుతున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారందరినీ వెనక్కి పంపి స్థానిక అమెరికన్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ

..2వ పేజీలో

## జనగణన కంటే పకడ్బందీగా..
# కులగణన చేశాం..!!

### అసెంబ్లీలో కులగణన నివేదికను ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి

సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

- రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలి..ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం
- కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం
- సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం
- గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం
- రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం
- రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం
- ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు
- 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం
- 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు
- మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం
- ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు
- భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది
- భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం
- బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది
- బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి

2 లో



**హైదరాబాద్:** సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. "రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం




## ఏపీలో 3 కమిటీలకు ఛైర్మన్‌ల
# నియామకం..!!

### నోటిఫికేషన్ జారీ చేసిన స్పీకర్

- ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు
- పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్‌గా కూన రవికుమార్
- అంచనాల కమిటీ ఛైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు
- మూడు ఫైనాన్షియల్ కమిటీలకు ఛైర్మన్‌లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ

2

**అమరావతి:** ఏపీ శాసన వ్యవస్థలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్‌లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్‌గా కూన రవికుమార్, అంచనాల కమిటీ ఛైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు నియామకాన్ని




## టీజీపీఎస్సీ గ్రూప్ 1 అభ్యర్థులకు
# అలర్ట్..!!

### మెయిన్స్ ఫలితాలకు లైన్ క్లియర్!

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. ఈ ఫలితాల విడుదలకు అవరోధంగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లో గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలవనున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. అనంతరం మొత్తం 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు తుది ఎంపిక త్వరితగతిన పూర్తవనుంది.

**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్నత ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది.

..2వ పేజీలో


## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్రం...
# మొట్టికాయలు..!!

మొండితనం వద్దు..
పట్టు విడుపు ధోరణి ముద్దు..

### తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు

- విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ కీలక సూచనలు
- తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు
- ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలి
- మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదు
- షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలి
- సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలి

విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ కీలక సూచనలు చేసింది. 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో వివరించింది. వచ్చే భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ చెప్పినట్టు తెలిసింది.




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది. ఈనేపథ్యంలోనే సోమవారం (ఫిబ్రవరి 3న) కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు పలికింది. మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదని సుతిమెత్తగా మొట్టికాయలు వేసింది. తదుపరి సమావేశం నాటికి షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలని, వాటి పంపకాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు.


..2వ పేజీలో

సూర్య
బుధవారం 05 ఫిబ్రవరి, 2025

# ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్రం మొట్టికాయలు..!!

**(మొదటిపేజి తరువాయి)**

**పేచీ ఎక్కడ?...** రాష్ట్రాల విభజన అన్నాక ఉమ్మడి ఆస్తులు, అప్పులను కూడా పంచుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించే క్రమంలో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన వంటి అంశాల్లో జనాభా దామాషా నిష్పత్తిని అనుసరించారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రకారం 58:42 నిష్పత్తిలో.. అంటే 58 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 42 శాతం వాటా తెలంగాణకు దక్కేలా ప్రతిపాదనలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఉద్యోగులు, రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి ఆస్తులు, రాష్ట్రం వెలుపల ఉన్న ఉమ్మడి ఆస్తులు, విద్యా సంస్థలు, ఉమ్మడి రుణాలు వంటి అనేకాంశాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో పొందుపరిచి, వాటిని ఎలా విభజించుకోవాలో సూచించారు. ఈ ప్రకారం ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాలు, వాటిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉమ్మడి నిధులు వంటివన్నీ విభజించుకుని పదేళ్లుగా ఎవరికి వారు పరిపాలన చేసుకుంటున్నారు. అయితే విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం




కుదరడం లేదు. ఈ రెండు షెడ్యూళ్లలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ వంటి పదుల కొద్ది సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థల విభజన పూర్తయినప్పటికీ.. రెండు షెడ్యూళ్లలో పొందుపరిచిన సుమారు 20 సంస్థల విభజన విషయంలోనే పేచీ నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న సంస్థల్లో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ , తెలుగు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం షీలా బెడె నేతృత్వంలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి విస్తృత సంప్రదింపుల తర్వాత కొన్ని సిఫార్సులు కూడా చేసింది. అయినా సరే.. రెండు రాష్ట్రాలు తమ వైఖరి విషయంలో మొండిపట్టుతో ఉన్నాయి. చాలా సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా ఉండడంతో వాటికి సంబంధించిన స్థిరాస్తులు సైతం తెలంగాణ భూభాగం లోనే ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్, కార్పొరేషన్లను విభజించే క్రమంలోనే పేచీ ఏర్పడుతోంది. ఆస్తుల్లో ఎక్కువ వాటా, అప్పుల విషయానికి వచ్చేసరికి తమకు సంబంధం లేదు అన్నట్టుగా రెండు రాష్ట్రాలు ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వైఖరిపైనే కేంద్ర హోంశాఖ అసహనంగా ఉంది. అందుకే హైలెవెల్ మీటింగ్‌లో పట్టువిడుపులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించాలని హితవు పలికింది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో
# కీలక పరిణామం..!!

### ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు

**తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. ఫిరాయింపు విషయంలో వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలంటూ అందులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ ఆధారంగా శాసన కార్యదర్శి నరసింహా చార్యులు మంగళవారం నోటీసులు పంపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అసెంబ్లీ కార్యదర్శి..**

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. ఫిరాయింపు విషయంలో వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలంటూ అందులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ ఆధారంగా శాసన కార్యదర్శి నరసింహా చార్యులు మంగళవారం నోటీసులు పంపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అసెంబ్లీ కార్యదర్శి ఈ నోటీసులు ఇచ్చారు. అయితే వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు కోరారు. 2024 మేలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆయనకు తగిన ఆదేశాలివ్వాలని కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవలే బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు.. తగిన సమయం అంటే ఎంత అంటూ ప్రశ్నించింది. నిర్దిష్ట సమయం చెప్పాలంటూ శాసనసభ కార్యదర్శిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రెటరీ నరసింహా చార్యులు నోటీసులు ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారిన ఏడుగురు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం సంజయ్‌కు మార్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. అనంతరం ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని గతంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను, తాజాగా కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్లను తెలంగాణ స్పీకర్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీకి అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది.



## వాళ్లను పంపేందుకు...
# ముహూర్తం కావాలా..?

**(మొదటిపేజి తరువాయి)** ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ట్రంప్, అధికారంలోకి వచ్చిన మర్నాటి నుంచే ఏరివేత కార్యక్రమం చేపట్టారు. అలా ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్నవారిలో సుమారు 18,000 మంది భారతీయులు ఉన్నారని అమెరికన్ ప్రభుత్వ సంస్థలు గుర్తించాయి. వారందరినీ డిటెన్షన్ సెంటర్లలో పెట్టిన అమెరికా, 205 మందిని మిలటరీ విమానం సీ-17లో ఎక్కించి భారత్‌కు వెనక్కి పంపించింది. టెక్సాస్ నుంచి బయలుదేరిన ఆ విమానం భారత్‌లోని అమృత్‌సర్ చేరుకుంది. నిజానికి భారతీయులను ప్రపంచవ్యాప్తంగా "మోస్ట్ యాక్సెప్టబుల్ కమ్యూనిటీ"గా చెబుతుంటారు. అంటే ఏ దేశానికి వెళ్లినా సరే.. భారతీయులు అక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను, చట్టాలను గౌరవిస్తూ.. తమ సంస్కృతిని సైతం కాపాడుకుంటూ జీవనం గడుపుతుంటారు. భారతీయుల కారణంగా స్థానికంగా ఆయా దేశాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతాయి తప్ప శాంతిభద్రతల పరంగా ఎన్నడూ విఘాతం కల్గించిన దాఖలాలు లేవు. అదే పాకిస్తాన్, సిరియా, ఇరాన్, ఇరాఖ్ వంటి మధ్య ఆసియా, పశ్చిమాసియా దేశాల నుంచి శరణార్థులుగా యూరప్ దేశాలకు వెళ్లినవారు శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ.. అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతూ అక్కడి సమాజంలో అలజడి సృష్టిస్తున్నారు. కొందరైతే ఏకంగా మతోన్మాదంతో ఉగ్రవాద చర్యలకు సైతం తెగబడుతూ మారణహోమాలు సృష్టిస్తున్నారు. ఈ తరహా పరిస్థితులు భారతీయుల కారణంగా తలెత్తలేదు. అయితే అక్రమమార్గాల్లో ఏ దేశానికి ఎవరు వెళ్లినా అది చట్ట విరుద్ధమే. అలా వెళ్లి అమెరికాలో ఉంటున్న భారతీయల విషయంలో భారత ప్రభుత్వం సైతం అమెరికా ప్రభుత్వానికి సహకరిస్తామని ప్రకటించింది. కానీ భారత్‌లోకి అక్రమంగా చొరబడి నివసిస్తున్నవారి విషయంలో ఏం చేస్తోంది? ఇదే ప్రశ్న ఇప్పుడు సుప్రీంకోర్టు సంధించింది.

**ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా?...** అక్రమ చొరబాటుదారులుగా గుర్తించినవారిని వెంటనే వెనక్కి పంపకుండా మీనమేషాలు లెక్కిస్తున్న అస్సాం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విరుచుకుపడింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కల్గిన పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో తృణమూల్ కాంగ్రెస్ పాలిత పశ్చిమ బెంగాల్ బంగ్లాదేశీ అక్రమ వలసదారులకు ఓటర్ ఐడీ కార్డు సహా ప్రభుత్వ ఫలాలన్నీ అందజేస్తూ ఓటుబ్యాంకుగా మార్చుకుంటోంది. అలా వచ్చిన బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాదు, మతోన్మాదాన్ని ప్రదర్శిస్తూ ఉగ్రవాద కార్యాకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాల్లో నేషనల్ రిజిస్ట్ ఆఫ్ సిటిజన్స్ (%చీ=జ%)ని తీసుకొచ్చి అక్రమ చొరబాటుదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. అలా గుర్తించినవారిని వెనక్కి పంపే క్రమంలో డిటెన్షన్ సెంటర్లలో పెట్టింది. అలా గుర్తించిన 63 మందిని వెనక్కి పంపకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. "ఒకసారి ఒక వ్యక్తిని అక్రమ చొరబాటుదారుడిగా గుర్తించాక, ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్య వెనక్కి పంపించడం. ఆర్టికల్ 21 ప్రకారం ఎల్లకాలం డిటెన్షన్ సెంటర్లో పెట్టడం కుదరదు. అస్సాంలో ఇలాంటి డిటెన్షన్ సెంటర్లు చాలా ఉన్నాయి. వాటి నుంచి ఎంతమందిని వెనక్కి పంపారు?" అంటూ జస్టిస్ భుయాన్ ప్రశ్నించారు. అక్రమ చొరబాటుదారులు ఏ దేశం నుంచో వచ్చారో తెలిసినా.. వారి చిరునామాలు తెలియక వారిని డిటెన్షన్ సెంటర్లలో ఉంచామన్న సమాధానాన్ని తప్పుబడుతూ.. వారిని ఆయా దేశాల రాజధానులకు పంపించండి అంటూ సుప్రీంకోర్టు సూచించింది. అడ్రస్ తెలియదు అన్న కారణం చూపుతూ ఎంత కాలం డిటెన్షన్ సెంటర్లలో ఉంచుతారంటూ జస్టిస్ ఓకా ప్రశ్నించారు. అక్రమ చొరబాటుదారులను వెంటనే బహిష్కరించాలని ధర్మాసనం పేర్కొంది. "వారి దేశం ఏదో మీకు తెలుసు. వారి చిరునామా తెలిసే వరకు మీరు ఎలా వేచి ఉండగలరు? వారు ఎక్కడికి వెళ్లాలో ఆ దేశం నిర్ణయించుకుంటుంది." అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిని వెనక్కి పంపే విషయంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ సహాయం కోరుతూ ప్రతిపాదనను ఎందుకు సమర్పించలేదని అస్సాం ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. అమెరికా అనుసరిస్తున్న వైఖరి చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాల్సిన పరిస్థితి ఉంది.


## ఏపీలో 3 కమిటీలకు ఛైర్మన్‌ల
# నియామకం..!!




**(మొదటిపేజి తరువాయి)** ఆమోదిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మూడు ఫైనాన్షియల్ కమిటీలకు ఛైర్మన్‌లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ఫైనాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్టు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 175 మంది శాసనసభ్యుల నుంచి 9 మంది చొప్పున, 58 మంది శాసనమండలి సభ్యుల నుంచి ముగ్గురు చొప్పున మూడు కమిటీల్లో నియమించారు.

## టీజీపీఎస్సీ గ్రూప్ 1
# అభ్యర్థులకు అలర్ట్..!!

**(మొదటిపేజి తరువాయి)** దీంతో గ్రూప్1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. **మార్చి 6 తెలంగాన ఐసెట్ నోటిఫికేషన్ విడుదల..** తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే




టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరన చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. **మార్చి 17 నుంచి పీజీఈసెట్ దరఖాస్తులు ప్రారంభం...** 2025-26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డి పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

## ఏకలవ్య మోడల్ గురుకులాల్లో
## 6వ తరగతి ప్రవేశాలకు
# నోటిఫికేషన్..

**రాష్ట్రంలోని మొత్తం 28 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలోని 28 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గురుకుల సంస్థ వెల్లడించింది.




ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి, విద్య, భోజనం అందిస్తారు. పైగా ఆంగ్లం బోధనా మాధ్యమంలో సీబీఎస్ఈ సిలబస్‌ను విద్యార్థులకు బోధిస్తారు. అర్హులైన గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన తదితర కేటగిరీలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 19, 2025వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 25న ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఏపీ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో 6వ తరగతి అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు తప్పనిసరిగా 2024-25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదివి ఉండాలి. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష మించకూడదు. విద్యార్థుల వయోపరిమితి మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల లోపు ఉండాలి. ఈ అర్హతలున్న బాలికలు, బాలురు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ఒక్కో ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో ఆరో తరతగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 28 ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో మొత్తం 1,680 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 840 సీట్లు బాలురకు, 840 సీట్లు బాలికలకు కేటాయిస్తారు. రాత పరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు ఇవే..**

- ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: ఫిబ్రవరి 19, 2025.
- అడ్మిట్ కార్డుల విడుదల తేదీ: ఫిబ్రవరి 22, 2025.
- ప్రవేశ పరీక్ష తేదీ: ఫిబ్రవరి 25, 2025.
- మొదటి మెరిట్ జాబితా వెల్లడి: మార్చి 15, 2025.
- ఎంపికైన విద్యార్థుల జాబితా వెల్లడి: మార్చి 25, 2025.

**పరీక్ష విధానం ఇలా..** ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీ విభాగం నుంచి 50 ప్రశ్నలు, అరిథ్‌మెటిక్ విభాగం నుంచి 25 ప్రశ్నలు, లాంగ్వేజ్ విభాగం నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష ఉంటుంది.

# జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం..!!

**(మొదటిపేజి తరువాయి)** తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం. జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు



నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. "భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## తిప్పారెడ్డి పల్లిలో...
# ఉచిత కంటి పరీక్షలు



**యాడికి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** : మండల పరిధి లోని తిప్పారెడ్డిపల్లి గ్రామం లో మండల ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధు సూదన రాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 5గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాముడు ,104 డి ఇ ఓ అనిల్, పైలట్ బాలాజి ,ఏ యన్ యం స్వర్ణలత, అంగన్ వాడి టీచర్ రాజ్యలక్ష్మి, ,ఆయా జైనూబీ,ఆశా కార్యకర్త పద్మావతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా...
# శ్రీ పాండురంగ స్వామి రథోత్సవం

**పోలవరం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాండురంగ స్వామి రథోత్సవం మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో



డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం పండితుల మంత్రోచ్చారణాల మధ్య స్వామివారికి మహా అభిషేకం పూజలు హారతులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శేష వాహనంపై శ్రీ పాండురంగ స్వామి రథోత్సవం ఊరేగింపు నేత్రపరంగా సాగింది. వందలాది మంది భక్తులు పాల్గొని పాండురంగ స్వామిని కీర్తించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ మాస రెడ్డి బోసి బాబు, కందిపప్పు సత్యనారాయణ, సెక్రటరీ పెద్దపల్లి గంగాధర్ రావు కార్యవర్గ సభ్యులు, పట్నాల మోహన్, తాడిమల్ల మణికుమార్, కాదులూరి గణపతి, తంగరంపూడి అభిలాష్, కోడూరి సాయి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# మహానందయ్య ఫోటో తొలగించండి

:చంద్రశేఖర్ ఆజాదు ఆదేశం

**మహానంది ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** : మహానంది దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానందయ్య చిత్రపటాన్ని వెంటనే తొలగించాలని ఆర్ జె డి చంద్రశేఖర్ ఆ



జాదు మంగళవారం ఆదేశించడం చర్చనీయాంశంగా మారిం ది. స్వాతంత్ర్యం రాక ముందు పూర్వం నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన మహానంది దేవస్థానం ఉందని ఎవరికి తెలియదు. ఆ ప్రాంత మంతా అటవీ జంతువులు తిరగడంతో పాటు నర మానవుడు కూడా ప్రవేశించలేని ప్రాంతంగా ఉండేదని గతించిన పెద్దలు పేర్కొనేవారు. అలాంటి సమయంలో మహానందయ్య అనే మహానుభావుడు మహానంది అనే ఒక క్షేత్రం అక్కడ ఉందని బయటి ప్రపంచానికి తెలియజేయడంతో పాటు ఆలయ అభివృద్ధి పరిచి అప్పట్లోనే నిత్యం ఉదయం సాయంత్రం పూజ కార్యక్రమాలు నిర్వహించి నంద్యాలకు చేరుకునే వారని నానుడి. కాలక్రమేణా క్షేత్రం అభివృద్ధితోపాటు దాదాపు 55 ఎకరాల భూమిని దానం చేయడంతో పాటు ఆలయ అభివృద్ధికి ఎంతో సేవ చేసిన ఆ మహానుభావుడి ఫోటో తొలగించమని స్థానిక ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ని ఆదేశించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అక్కడ ఉన్న పత్రిక విలేకరులతో పాటు, స్థానిక సిబ్బంది మహానందయ్య గురించి తెలపగా అలాంటివారు కోకొల్లలుగా ఉన్నారని అందరి ఫోటోలు కార్యాలయంలో ఏర్పాటు చేస్తారా అని ఈవోను ప్రశ్నిస్తూ మరలా వచ్చేసరికి ఆ చిత్రపటం అక్కడ ఉండకూడదని అవహేళన చేస్తూ ఆదేశాలు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది. పై స్థాయిలో ఉన్న అధికారులకు ఇలాంటివి మామూలే నా అనే ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి. మరి కొన్ని క్షేత్రాల్లో రాజుల పేర్లు వారి శిల్పాలు ఉన్నాయి వాటిని తొలగిస్తారా.... అధికారులు స్థానికంగా ఉన్న వాటిపై అవగాహన లేక అలా ప్రవర్తిస్తున్నారా.. లేక నేను పై అధికారిని కదా నేను చెప్పిందే వేదం అనే ధోరణిలో ప్రవర్తిస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది. మహానందయ్య చిత్రపటాన్ని తొలగిస్తే స్థానికంగా తీవ్ర వ్యతిరేకత ఎదురు అవడంతో పాటు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని సమాచారం. దీనికి బాధ్యత అధికారులు వహిస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఆలయ చరిత్ర తెలియకుండా మాట్లాడితే ఏమిటి లాభం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## హజరత్ షా అలీ గంజే షాహిద్ బాబా రహంతుల్లా
# గంధం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**అన్నమయ్య బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** జిల్లా లోని రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం గ్రామంలో వెలసిన హజరత్ షా అలీ గంజే షహిద్ బాబా రహమతుల్లా





అలైహి గారి గంధం కార్యక్రమమునకు దర్గా కమిటీ వారు ఆహ్వానం మేరకు చిన్నమండం మండలం టీడీపీ నాయకులు, మైనారిటీ నాయకులతో కలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు గంధం వేడుకల్లో కడప పెద్దదర్గా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ అరీఫుల్లా హుసేనీ తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి పీఠాధిపతి గారిచే ఆశీర్వాదం పొందారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు గారికి మైనారిటీ నాయకులు ఘజామాలతో ఘనస్వాగతం పలికినారు. ఈకార్యక్రమంలోచిన్నమండెం మండలం తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్ ఖాన్,రాంప్రసాద్ నాయుడు,బాలచంద్ర యాదవ్, మయాన ఇర్షాద్ ఖాన్ .సైఫుల్ల ఖాన్.రైస్ మిల్ శంకర.తంజీర్ ఖాన్.వాజీద్ ఖాన్. రంతుల్లాఖాన్. తాజుద్దీన్ ఖాన్.షాబుద్దీన్. బాబు. సిద్దయ్య. సాదిక్. ఫరూక్. బర్కత్. బాబ్జాన్. ఫయాజ్. ఫయాజ్ ఖాన్.జవాద్ ఖాన్.జావీద్,జాఫర్ ఖాన్.తదితరులు పాల్గొన్నారు.

# మనుషుల కన్నా కుక్కలే నయం..విశ్వాసంగా ఉంటాయి

### తిన్నంటివాసాలు లెక్కపెట్టడం అంటే నిన్న జరిగిన ప్రెస్ మీట్ నే ఉదాహరణ...తనపై ప్రెస్ మీట్ పెట్టిన వారి గురించి మాట్లాడదలచుకోలేదు

### ప్రతాప్ రెడ్డి ఎలా రాజకీయాల్లోకి వచ్చాడు కావలి పట్టణ ప్రజలకు తెలుసు

**నెల్లూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** : మనుషుల కంటే కుక్కలు విశ్వాసంగా ఉంటాయని అని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కావలికి విచ్చేసిన ఆయన తన నివాసంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో జరిగిన రియాల్టర్స్ సమావేశాన్ని గురించి హాట్ కామెంట్ చేశారు. మనుషుల కంటే కుక్కల విశ్వాసంగా ఉంటాయి..తనపై ప్రెస్ మీట్ పెట్టిన వారిపై ఇంతకన్నాతాను ఎక్కువ మాట్లాడదలచుకోలేదని తెలిపారు. ఎవరు ఎలాంటి వారు. ఎవరు ఏం చేశారు. రాష్ట్ర మొత్తం తెలుసని తనపై ప్రెస్ మీట్ పెట్టిన వారి గురించి కూడా ఒక పట్టణంలో వివిధ రకాలుగా చర్చ జరుగుతుందని దీనిపైన ముందు సరి చేసుకుంటే బాగుంటదని ఆయన అన్నారు.. త్వరలో ప్రజలే వాళ్లకు సరైన బుద్ధి చెప్తారని, ఇంతకంటే నేను వాళ్ళ గురించి మాట్లాడనని చెప్పారు. ఈ మాటతో కావలి వైఎస్ఆర్సిపి నాయకులు కేరింతలతో జై జగన్ జై ప్రతాప్ అన్నా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల



కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు ఎంపీటీసీ సుందర్రాజు మల్లారెడ్డి, అల్లూరు నాయకులు బీర రమేష్, గుర్రం వెంకటేశ్వర్లు పట్టణ ఫ్లోర్ లీడర్ కనుమల్లపూడి వెంకటనారాయణ జగదీష్ రెడ్డి,ఆత్మకూరు రాజేష్, జడ్పిటిసి జంపాణి రాఘవులు, మాజీ ఏఎంసి సన్నీ బోయిన ప్రసాద్..ఇన్చార్జిలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కావలి రూరల్ టౌన్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హెూంమంత్రిని కలిసిన
# టీడీపీ యువ నాయకులు



**తాళ్ళపూడి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** : తాడిపూడికి చెందిన టిడిపి యువ నాయకులు సోమవరం హెూంమంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలసి పెళ్లి శుభలేఖను అందజేశారు సీనియర్ నాయకులు నామా శ్రీరాములు మనవడుమరియు తాడిపూడి టిడిపిని ముందుకు నడిపిస్తున్న నామా కొండబాబు తన కుమారుని వివాహానికి హాజరువ్వాలని కోరుతూ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు శుభలేఖ అందజేశారు.ఈ కార్యక్రమం లో తాడిపూడి తెలుగుదేశం యువ నాయకులు నామ సురేంద్ర కుమార్, సిద్దన రాధాకృష్ణ, మరియు కరుణాకర్ మొదలకు తదితరులు ఉన్నారు.

## కొవ్వూరు నుంచి పుణ్యక్షేత్రాలకు...
# నడిపిన ప్రత్యేక ఆర్టీసీ బస్సు

**కొవ్వూరు జనవరి 04 సూర్య న్యూస్** : కొవ్వూరు ఆర్టీసీ డిపో నుంచి సోమవారం క్రైస్తవ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బయలుదేరి వెళ్లింది ఇప్పటివరకు క్రైస్తవ పుణ్యక్షేత్రాలకు 2 బస్సులను నడిపినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ వై. వి. వి. ఎన్ కుమార్ తెలిపారు ఈ నెలలో కుంభమేళాకు ఒక బస్సును పంపించినట్లు ఆయన వివరించారు ఈ సందర్భంగా క్షేత్ర దర్శని పేరుతో కొవ్వూరు డిపో నుంచి హిందూ, క్రిస్టియన్, ముస్లిం పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు పంపుతున్నట్లు తెలిపారు.




## శ్రీ దుర్గ వీరభద్ర స్వాములకు
# ప్రత్యేక అలంకరణ

**హిందూపురం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ దుర్గా వీరభద్ర స్వాముల వారికి రత సప్తమి పండుగ






పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి వీరభద్ర స్వామికి ప్రత్యేక అలంకరణ గావించారు. ఈ సందర్భంగా వేద పండితుల వేదమంత్రాలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలు నిర్వహించారు. రథసప్తమి పండుగ పర్వదినం పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు లేపాక్షి ఆలయాన్ని విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవడం కోసమెరుపు. ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి వందలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదభినయం గావించారు. ఆలయ చైర్మన్ రమానందం ఆధ్వర్యంలో లేపాక్షి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో ప్రతిరోజు అమ్మవారికి వీరభద్ర స్వామి కి ప్రత్యేక అలంకరణ గావించడం జరుగుతోంది.

# ఫీజు పోరు వాయిదా

### మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రకటన

**కావలి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ, ఈనెల 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నాం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు . ఎన్నికల కోడ్ అమలులో



ఉన్నందున, మా 'ఫీజు పోరు' కార్యక్ర మానికి అనుమతి ఇవ్వాలని కోరినా, ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాలేదు అని చెప్పారు . దీంతో ఆ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత, మార్చి 12వ తేదీన 'ఫీజు పోరు' నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు లేదా అంతకన్నా ముందు ఏమైనా తేదీలు ప్రకటన ఇస్తే మీడియాకు తెలియజేస్తామని చెప్పారు. వైఎస్ఆర్సిపి నాయకులు మద్దిబోయిన వీర రఘు బీద రమేష్ కేతిరెడ్డి జగదీష్ రెడ్డి ,జడ్పిటిసి జంపాల రాఘవులు, సన్నిబో యినా ప్రసాద్ వేమిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి గుర్రం వెంకటేశ్వర్లు ఆత్మకూరు రాజేష్ కావలి మండల రూరల్ నాయకులు శ్రీనివాసులు తిరుపతి వావిలాల,వంశీ రెడ్డి, వాక శ్రీనివాసులు రెడ్డి,ఇల్లా సురేష్ , ఎంపీటీసీ సుందర్రాజు, మల్లారెడ్డి,, తాళ్లపాలెం సురేష్ ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో అందిన భూ సమస్యల దరఖాస్తులను
# వేగవంతంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**అన్నమయ్య బ్యూరో జనవరి 4 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సదస్సుల్లో అందిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం అన్నమయ్య జిల్లా రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించి పి జి ఆర్ ఎస్ మరియు రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం అంశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవితో కలిసి తాసిల్దారు, మండల సర్వేయర్, వీఆర్వోలతో కలెక్టర్ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తెలిపారు. రాజంపేట మండలానికి సంబంధించి పి జి ఆర్ ఎస్ ద్వారా 26 భూ వివాదాలు అర్జీలు అందాయని, అలాగే రెవెన్యూ సదస్సులలో 271 దరఖాస్తులు అందాయన్నారు. వీటిని నిర్ణీత కాల పరిమితిలోగా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని సూచించారు. పి జి ఆర్ ఎస్ లేదా రెవిన్యూ సదస్సులలో గ్రామంలో అన్నదమ్ముల సమ్యస్యలు, ముటేషన్స్, సరిహద్దు సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయని సమన్వయంతో అందరూ కలసి వాటిని పరిష్కరించడంతో మరింత



సులభతరం అవుతుందని అన్నారు. ముటేషన్స్ లో సదరు కుటుంబ సభ్యులు భాగ పరిష్కారం చేసుకొని వస్తే త్వరగా ముటేషన్ చేయడంజరుగుతుందని దరఖాస్తుదారులకు వివరించాలన్నారు.ఒకవేళ వారు స్పందించకుంటే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారంపై స్వయంగా పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్కు సూచించారు. రెవిన్యూ సర్వీసులు ఒక క్లిష్టమైన ప్రక్రియ. ప్రజలతో మంచిగా గౌరవంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుంది. %ఎ%ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాల మేరకు విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ఒత్తిడిలు రావడం సహజమని అంతమాత్రాన అధైర్య



పడకుండా నిబంధనల మేరకు పనిచేయాలని సూచించారు. మీరందరూ ఒక కుటుంబంలా కలిసి పని చేసినప్పుడు సమస్యను అధిగమించే అవకాశం ఏర్పడుతుంది. ఎవరి పైన అయినా ఒత్తిడి ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. అంతకు ముందుగా రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి లో సర్వేనెంబర్ 101/3 లో అందిన ముటేషన్ పరిష్కారం అంశాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సమావేశంలో తాసిల్దారు పీర్ మున్ని, ఎంపీడీవో వరప్రసాదరావు, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 05 ఫిబ్రవరి, 2025


# డాగ్ షో అదుర్స్

**25 జాతులకు చెందిన కుక్కలు డాగ్ షో లో ప్రదర్శన**

**కెనాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహణ..ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేసీ కార్తీక్ దంపతులు**

**నెల్లూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** వి ఆర్ సి గ్రౌండ్ లో 25 జాతులకు సంబంధించి డాక్ షో విన్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేసీ కార్తీక్






దంపతులు విచ్చేశారు.. నెల్లూరు కెనాల్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ షో కి పలువురు తమ పెంపుడు జాతి కుక్కలను ప్రదర్శించారు. మనం ఎంతో ప్రేమ పెంచు కుంటున్న శునకారులను తీసుకు రావడంతో విఆర్సీ గ్రౌండ్ లో పలువురు చూపర్లను



ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వచ్చిన జేసీ కార్తీక్ దంపతులు 25 జాతుల కుక్కలు,పక్షులు, పాములను చూసి తన్మ యంలో మునిగిపోయారు. ఈ ఏడాది కూడా జర్మన్ షెఫర్డ్,పామరేనియస్, హస్కీ, తదితర జాతులకు చెందిన కుక్కల విన్యాసాలు చేపట్టాయి,కుక్క ఎన్ని నిమిషాల్లో ఎంత దూరం నడుస్తుంది... యాజమాని మాట అర్థం చేసుకుంటుందా... లేదా.. నడక...పరుగు...ఇంకా ఆరోగ్యంగా ఉందా.. తదితర అంశాలు ఆధారంగా బహుమతులు ప్రధానం చేశారు. షో సందర్భంగా వివిధ జాతుల పాములు పక్షుల ప్రదర్శన ఏర్పాటు చేశారు.. షోలో నెల్లూరు వాసి అయిన నరేష్ కు చెందిన డాబర్మాన్ మొదటి బహుమతి గెలుచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మిగిలినవి వివిధ బహుమతులు అందుకున్నాయని తెలిపారు... షో నిర్వహణ మాట్లాడుతూ షూ కు యజమానులు వివిధ జాతులకు చెందిన కుక్కలను తీసుకువస్తున్నారని,ప్రతి ఏడాది ఏదో ఒక కొత్త కుక్కలను జాతికి సంబంధించి ప్రదర్శన జరుగుతూ ఉంటుందని సురేంద్ర కుమార్ క్లబ్ సెక్రటరీ తెలిపారు... అనంతరం బొబ్బల శ్రీనివాస్ యాదవ్ నెల్లూరు కెనాల్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి డాగ్ షో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిసారి ఎంతో ఆదరణ లభిస్తుందని. వివిధ అంశాల ఆధారంగా బహుమతులు అందజేస్తున్నామన్నారు.. కెనాల్స్ క్లబ్ నిర్వాహకులు సభ్యులు డాగ్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నరసప్ప మృత దేహానికి ఘన నివాళి

**హిందూపురం ఫిబ్రవరి 04సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం నాయనపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు



రామాంజనేయులు తండ్రి నరసప్ప సోమవారం రోజు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసు కున్న వెంటనే వై ఎస్ ఆర్ సి పి హిదూపురం నియోజకవర్గం ఇంచార్జి దీపికా మంగళవారం రామాంజ నేయులు స్వగృహానికి వెళ్లి నరసప్ప మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. ఈ సందర్బంగా దీపికా మాట్లాడుతూ మి ఇంటి యాజమని నరసప్ప మరణించడం మీ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. భవిష్యత్ లొ మీ కుటుంబాన్ని అని విధాలా ఆదుకుంటాం అని కుమారుడు రామాంజ్జినేయులుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండలకన్వీనర్ నిసార్ అహమద్,వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ బషీర్, నాయకులు రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, తిప్పన్న, ఆన్సర్, చాందు, షేక్ బాబా, తంజీర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిర వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కొవ్వూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** : కొవ్వూరులోని గోష్పాద క్షేత్రం నందు కొలువు దీరిన శ్రీ సద్గురు సుందర సాయిబాబా వారి మందిరం 30వ వార్షికోత్సవం మంగళ వారం వైభవంగా నిర్వహిం చారు ఈ వార్షికోత్సవంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని సాయిబాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మద్దిపట్ల శివరామ కృష్ణ, కంఠమణి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు అనంతరం అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు అన్నదాన కార్యక్రమన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైనారు .

### శ్రీ దుర్గమతా ఆలయాన్ని సందర్శించిన

## పాట్నా హైకోర్టు జడ్జి

**హిందూపురం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల కేంద్రంలో వెలిసిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గ పాపనానేశ్వర రఘునాథ ఆలయాన్ని



మంగళవారం పాట్నా హైకోర్టు మాజీ జడ్జి వికాస్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహ శర్మ వేద పండితుల వేదమంత్రాల నడుమ ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను గూర్చి ఆయనకు వివరించారు ఆలయ విశిష్టతను తెలుసుకున్న వికాస్ జై సంతృప్తి వ్యక్తం చేశారు. రిటైర్డ్ జడ్జ్ కు లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ దుశ్యాలవలతో సన్మానం గావించి మెమొంటో అందజేశారు. వీరి వెంట లేపాక్షి తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ కుమార్ రెడ్డి, విఆర్ఓ రమేష్, తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగగా సూర్య దేవుని రథోత్సవం

**జనసంద్రంగా మారిన గొల్లల మామిడాడ**

**ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా సూర్య దేవుని రథయాత్ర ప్రారంభం ..సకల ప్రాణకోటికి జీవనాధారం సూర్యుడే.. నల్లమిల్లి**

**పెదపూడి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని గొల్లలమామిడాడ గ్రామంలోనే కాక భారతదేశంలోనే వైష్ణవ



సాంప్రదాయంతో పూజలందుకుంటున్న సుప్రసిద్ధ దేవాలయం శ్రీ ఉష పద్మణి ఛాయా సౌమ్య సమేత శ్రీ సూర్య నారాయణమూర్తి దేవాలయం ఈ ఆలయంలో పూర్వకాలం నుండి వైష్ణవ సాంప్రదాయం ప్రకారం స్వామివారు ఇక్కడ పూజలు అందుకుంటున్నారు అందులో భాగంగా ప్రతి సంవత్సరం రథసప్తమి రోజున స్వామి వారి జయంతిగా భీష్మ ఏకాదశి రోజున స్వామివారి కల్యాణ మహోత్సవమును అంగరంగ వైభవంగా జరిపించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. అయితే మంగళవారం రథసప్తమి సూర్య జయంతి కావడంతో గొల్లలమామిడాడ గ్రామం జనసంద్రంగా మారింది అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు



ఆలయ అర్చకులు రేజేటి వెంకటాచార్యులు మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా స్వామివారి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ కావించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించడం జరిగిందన్నారు అనంతరం స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు ఈ రథోత్సవం ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు ఆలయ అధికారులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దంపతులకు ఆలయ పద్ధతులు ప్రకారం ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం ప్రత్యేక పూజలు గావించి రథోత్సవాన్ని ప్రారంభించారు అశేష జనవాహిక మధ్య స్వామి



వారి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సకల ప్రాణికోటికి జీవనాధారం సూర్యుడని ఈ రథసప్తమి రోజు సూర్య భగవానుడిని ప్రార్థించడం తద్వారా ప్రజలకు మంచి జరగడం జరుగుతుందని అదేవిధంగా రథసప్తమి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు గొల్లల మామిడాడ ఎన్ డి ఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రథయాత్రను గావించారు.

### ఎస్డీపీఐ పార్టీ ఎపి రాష్ట్ర నూతన కార్యదర్శిగా

## ఎన్.అబ్దుల్ సుభాన్

**హొళగుంద ఫిబ్రవరి 04సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టిపిఐ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. ఈ నూతన కార్యవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన




కార్యదర్శిగా హొాలగుంద గ్రామానికి చెందిన ఎస్ డి పి ఐ నాయకులు ఎన్. అబ్దుల్ సుభాన్ ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేసింది. దీంతో మండలంలోని ఎస్ డి పి ఐ నాయకులలో నూతన ఉత్సాహం నెలకొంది. నూతనంగా ఎన్నికైన ఏపీ రాష్ట్ర ఎస్ డి పి ఐ కార్యదర్శి మాట్లాడుతూ పార్టీ పెద్దలు నాయకులు తమను గుర్తించి బాధ్యతతో రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు వారికి శుభాభినందనలు తెలిపారు. అలాగే పార్టీ పెద్దలు ఇచ్చిన గుర్తింపుకు మన్నికగా పార్టీ అభివృద్ధికి గ్రామస్థాయి నుండి కృషి చేస్తానని ఆయన అన్నారు.

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయానికి

## స్థలాన్ని కేటాయించండి

**- సిపిఐ మండల సమాఖ్య డిమాండ్**

**హొళగుంద ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని స్థానిక సిపిఐ మండల కార్యదర్శి పెద్దహేట మారెప్ప డిమాండ్



చేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక తహసిల్దారు కార్యాలయానికి ఆకస్మికంగా తనిఖీ కోసం వచ్చిన సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ కు సిపిఐ అనుబంధ సంస్థ అయిన ఏఐటీయూసీ మండల కార్యదర్శి కే రంగన్న రైతు విభాగపు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య లతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. మండలంలో ఇప్పటిదాకా ఎన్నో ప్రజా పోరాటాలు చేసి తాము ప్రజల పక్షాన ఉన్నామని అయితే తమకు మండల కేంద్రంలో ఎలాంటి పార్టీ మండల కార్యాలయం లేకపోవడం శోచనీయమని అన్నారు. ఇందుకు స్పందించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం కోసం నాయకులు స్థలాన్ని కేటాయించాలని కోరటంపై వారి విజ్ఞప్తిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి స్థలం చేకూరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన





**ఆలూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ఆలూరు లో జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించిందిని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరు ప్రిన్సిపల్ వి రమాదేవి అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆలూరు నందు నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ,యువకుల కొరకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా నందు సన్ కిషన్ అగ్రి అండ్ కో ,క్రెడిట్ యాక్సెస్ లిమిటెడ్ ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 71మంది నిరుద్యోగ యువతీ,యువకులు పాల్గొన్నారు. వీరిలో 36 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వీరేష్, స్కిల్ హబ్ ట్రైనర్ మన్సూర్ అలీ,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

### దండు మరిగమ్మ ఆలయ నిర్మాణానికి....

## లక్ష ముప్పై వేల రూపాయలు చెక్ అందజేత

**హిందూపురం ఫిబ్రవరి 04సూర్య న్యూస్** : స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం రాజీవ్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న దండు మరిగమ్మ ఆలయని కి



మంగళవారం ఆల య కమిటీ సభ్యు లకు ఒక లక్ష ముప్పై వేల రూపాయలు చెక్ ను అందచే శారు. లేపాక్షి ఆల య చైర్మన్ రమనం దన్ ఇచ్చిన మాట ప్రకారం దండు మరిగమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ గతం లో పేర్కొన్నారు. దానిని ద్రుష్టి లో ఉంచుకొని మంగళవారం మధ్యాహ్నం ఆయనను కలిసిన ఆలయ కమిటీ సభ్యులకు 1, 30, 000 అందజేశారు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అందజేస్తామని గతంలో చెప్పిన మాట మేరకు నగదును అందజేస్తున్నట్టు రమా నందన్ తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో ఆలయల కు సహాయసహకారాలు అందచేయడం జరుగుతుంది. ఆలయ కమిటీ చైర్మన్ మాట ఇంచ్చినప్రకారం నడుచుకుంటూన్న ఆయనకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ రాజీవ్ కాలనీ దద్దు మరిగమ్మ కమిటీ సభ్యులు నారాయణప్ప, రామాంజ్జినేయులు,కాలనీ వాసూలు తదితరులు పాల్గొన్నారు.

### గోసంరక్షణ కార్యక్రమం నిర్వహించిన కాకినాడ జిల్లా

## భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

**రథసప్తమి సందర్భంగా వేలాది మంది భక్తులకు ప్రసాదం మజ్జిగ మంచినీళ్లు పంపిణీ**

**కాకినాడ బ్యూరో /పెద్దాపురం/ ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** సేవరత్న అవార్డు గ్రహీత,భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో రథసప్తమి మహా పర్వదినం సందర్భంగా పెద్దాపురం పాండవుల మెట్ట పై వెలసియున్న శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయం కొండ కింద నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పులిహోర మంచినీళ్లు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గోమాత ప్రాముఖ్యత తెలియజేస్తూ గోవును భారతీయులజాతీయ సంపద అని గోమాతను మనం అందరం కాపాడుకోవాలి కేంద్ర ప్రభుత్వం తక్షణమే గోమాతరం జాతీయ జంతువుగా పరిగణిస్తూ సంపూర్ణ గోవధ నిషేధించాలి అలాగే రాష్ట్ర





ప్రభుత్వం గోవుని రాష్ట్ర జంతువుగా ప్రకటిస్తూ గో సంరక్షణకు రైతులకు గోశాలలకు కనీస వేతనం కల్పించాలి తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లాల వారీగా గోశాలు ఏర్పాటు చేసి గోశాలల నుంచి వచ్చిన స్వచ్ఛమైన ఆవు నేతితో శ్రీవారికి లడ్డు ప్రసాదం నైవేద్యంగా సమర్పించాలని టీటీడీ పాలకమండలిని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ సభ్యులు సేవాదళాలు 200 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద వితరణ లో పులిహోర ప్రసాదం మజ్జిగ వాటర్ ప్యాకెట్ గుడికి వచ్చిన భక్తులకు బాటసారులకు 5000 మందికి పంపిణీ చేశామని తెలియజేశారు. హిందువులు అందరూ ధర్మమార్గంలో నడవాలి ధర్మం పాటించాలి గోవులను రక్షించాలి గోవులను పోషించాలని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అధ్వానంగా రోడ్డు వాహనాల...

# ప్రయాణికులు పాట్లు



**తాళ్ళపూడి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని పైడిమెట్ట గ్రామంలో రోడ్డు అద్వానంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై గుంతలతో నానా అవస్థలు పడుతున్నారు ఆ గుంతల్లో రాళ్ళుతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు ఒక్కసారి పెద్ద వాహనాలు వచ్చేటప్పుడు టైర్ ఎక్కినప్పుడు కంకర రాళ్లు లేచి వాహనదారులకు తగిలి గాయాలపాలవుతున్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానికులు కోరారు.

### మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభ రెడ్డి

# ఇంటిపై జరిగిన దాడులు

**కాకినాడ /కిర్లంపూడి బ్యూరో ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం గుమ్మరేగుల గ్రామ సర్పంచ్ రాపర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో



మొన్న జరిగిన మాజీ మంత్రి వర్యులు ముద్రగడ పద్మనాభ రెడ్డి ఇంటి పై జరిగిన దాడులు ను కండిస్తూ ఏమైనా చెయ్యాలి అనుకుంటే ప్రజలు కి మీ కూటమి ప్రభుత్వం ఇచ్చే హామీలను నేరవేర్చి ఇదిగో ప్రజలు కు మేము చేసాం అని చెప్పు కోవాల కానీ ఒక జనసేన పార్టీ కి సంబందించిన కార్యకర్త మద్యం సేవించి ట్రాక్టర్ ను ఇంటి పై దూసుకువెళ్ళుతు ఆయన ప్రాణాలకు నష్టం కలిగించాలి అనే ఉద్దేశ్యం తో అంతే కాకుండా అక్కడ ఉన్నా కార్ ను ఫ్లెక్సీ లను గుద్దుకుంటూ ఇలాంటి దాడులకు దిగి మీ విధి విధాన్నాని దిగజార్చుకుంటున్నారు. ఎప్పుడు ఎల్లా కాలమూ ప్రభుత్వం ఉండిపోదు ప్రభుత్వలు వస్తుంటాయి పోతుంటాయి దయచేసి ఈ దాడులు ఆపకపోతే రాష్ట్రం మొత్తం ఉద్రిక్తం చేస్తాము. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చిరిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో డిసీసీబీ మెంబర్ పులి మధు, కే కొత్తూరు సర్పంచ్ దాలియ దొర,వైస్ ఎంపీపీ సాయి, ములగపూడి ఎక్స్ సర్పంచ్ అంకం రెడ్డి సతీష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్ల సత్తిబాబు, డి సత్తిబాబు, యామల అరుణ, కంచర్ల రాజు, గుమ్మరేగుల తమ్మయ్య, గిడుతూరి వెంకటరమణ, ఎమిలి వీరబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో పార్కుల అభివృద్ధికి కృషి

**వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రణాళిక..మరో రెండు పార్కులు ఏర్పాటుకు చర్యలు**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించే విధంగా పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.



జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప (పెద్ద పార్క్) ను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రధాన రహదారుల్లో వాకింగ్ ట్రాక్లను ఏర్పాటుకు సోమప్ప సర్కిల్ వద్ద రహదారులను పరిశీలించారు. పార్క్ అభివృద్ధికి, కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు గురించి మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ఉన్న పార్కులను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా తయారు చేస్తామని తెలిపారు. అలాగే పట్టణంలోని మరో రెండు పార్కులను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్కులో కావాల్సిన సౌకర్యాలు ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉదయం పూట ప్రజలు వచ్చే వాకింగ్ కు, వ్యాయామం కు కావలసిన ఏర్పాట్ల గురించి చర్చించినట్లు తెలిపారు. అలాగే ప్రధాన రహదారుల్లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన

**పిహెచ్సి డాక్టర్ స్వాతిసాయి**



**వేంపల్లె ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దీనోత్సవం సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 4 ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ దీనోత్సవాన్ని నిర్వహిస్తారని, క్యాన్సర్ బారిన పడకూడదంటే ప్రజలంతా ఈవ్యాధిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి కారకాలు, నివారణ గుర్తించే విధానం, చికిత్స వంటి అంశాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు, సిహెచ్ఓలు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

### పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును

# గెలిపించాలని కోరుతూ ప్రచారం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** కృష్ణ, గుంటూరు జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణ్ రావు ను గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజా కార్మిక కర్షక నిరుద్యోగుల గొంతుక పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావ గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ లక్ష్మణరావు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వివి రాంప్రసాద్, రావేళ్ళ శేషు, దాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి సందర్భంగా శ్రీశైలంలో సూర్యారాధన పూజలు

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** రథసప్తమి (మాఘ శుద్ధ సప్తమి) పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో సూర్యారాధన జరిపించబడింది. ఈ కార్యక్రమానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు జరగకుండా ఉండాలనీ, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగ కుండా ఉండాలని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పడం జరిగింది. తరువాత కలశ స్థాపనచేసి కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం వైదికాచార్యులు ఆయా బీజమంత్రాలతోనూ, ప్రత్యేక ముద్రలతోనూ సూర్య



నమస్కారాలు చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సూర్యయంత్ర పూజ, వేదపారాయణలు, అరుణపారాయణ, జరిపించబడ్డాయి. అనంతరం సూర్యభగవానుడికి ఉత్తర పూజనము (షోడశోపచారపూజ), నివేదన, మంత్రపుష్పము జరిపించబడ్డాయి. కాగా మన పురాణాలలో ఈ సూర్యారాధన ఎంతో విశేషంగా చెప్పబడింది. సూర్యారాధన వల్ల అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రథసప్తమి రోజున సూర్యుని ఆరాధించడం ఎంతో ఫలదాయకం. మన్వంతర ప్రారంభంలో సూర్యభగవానుడు మాఘశుద్ధ సప్తమి రోజున మొట్టమొదటిసారిగా తన ప్రకాశాన్ని లోకాలకు అందించాడని చెబుతారు. అందుకే రథసప్తమి రోజును సూర్యజయంతిగా జరుపుకోవడం ఆచారంగా కొనసాగుతోంది. ఈ కార్యక్ర మములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ వ్యాధిని తొలి దశలోనే గుర్తించి

# చికిత్స పొందాలి

**రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు**

**ధర్మవరం ఫిబ్రవరి04 సూర్య న్యూస్** ధర్మవరం క్యాన్సర్ వ్యాధిని తొలి దశలోనే గుర్తించి సరియైన వైద్య చికిత్సలను పొందాలని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు



తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ క్యాన్సర్ డే గూర్చి ప్రజలకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే అంటూ వ్యాధులు పలు రోగాలను నివారించడంలో చికిత్స అందించడంలో ను, మరణాలను అరికట్టవచ్చునని తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో ఇటీవల మృతుల సంఖ్య పెరుగుతున్నాయని, కారణం తొలి దశలో గుర్తించలేకపోవడమే మరణముకు కారణమని తెలిపారు. స్త్రీలకు రొమ్ము క్యాన్సర్, గర్భకోశ ముఖ ద్వారం వద్ద ఈ వ్యాధులు వస్తాయని, పురుషులకు ఊపిరితిత్తులు, గొంతు, కడుపు, పేగుల క్యాన్సర్ వస్తుందని తెలిపారు. అంతేకాకుండా పొగాకు ఏ రూపంలోనైనా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. సిగరెట్టు, గుట్కా, పాన్ మసాలా లాంటిది దూరంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి అనేది నొప్పి లేకుండా తీవ్రతరం అవుతుందని తెలిపారు. గర్భస్థ ముఖద్వారా క్యాన్సర్ కు వ్యాక్సిన్ ఉందని వారు తెలిపారు. కావున తొలుత బాలికలు యుక్త వయసు రాకమునుపే క్యాన్సర్ కు(గర్భస్థ ముఖ ద్వారా క్యాన్సర్ కు) వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు.

### స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు

# దరఖాస్తు చేసుకోండి

**మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**

**ధర్మవరం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ధర్మవరం స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా వెబ్సైటు నందు జనవరి 31వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు బీసీ ఈ బీసీ వారికి 21 -60 సంవత్సరాల మధ్య ఉండాలి అని తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు చెందిన వారు అయి ఉండాలని జనరిక్ మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకోవడానికి బి ఫార్మసీ, డి ఫార్మసీ చేసిన వారు అర్హులని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రము, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్ మొదలగు డాక్యుమెంట్స్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా..

# ప్రాథమిక దశలో చికిత్సతో కేన్సర్ నివారణ

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 04సూర్య న్యూస్** మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లతో కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని కేన్సర్ ను ప్రాథమిక దశలో






గుర్తించి తగిన చికిత్స పొందితే నివారణ సాధ్యమని సూర్య గ్లోబల్, టీమ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డా.బీహెచ్ పీఎస్. వీర్రాజు పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా మాధవపట్నం రైల్వే గేటు వద్ద నున్న సూర్య గ్లోబల్ హాస్పిటల్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డా.వీర్రాజు మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి పట్ల ఆందోళన వద్దని అవగాహనతో నివరించవచ్చుని అన్నారు. ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందితే 99శాతం నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా మహిళల్లో కేన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయన్నారు. కేన్సర్ కు తమ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో అత్యాధునిక సాంకేతికతతో చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ డా.కరుణ,రాజా, ఏవో తిరుపతి రావు, వైద్యులు, పిఎంపి అసోసియేషన్ ప్రతినిధులు, నర్సింగ్ కాలేజి ప్రతినిధులు, విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేటి బాచావో బేటి పడావో పై అవగాహన

**భ్రుణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత**

**సమాజంలో ఆడ, మగ ఇద్దరు సమానమే**

**వేంపల్లె ఫిబ్రవరి04 సూర్య న్యూస్:** గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ సమానత్వం, బాల్య వివాహాలు అరికట్టడం, ఫోక్సో చట్టం, మహిళల చట్టం తదితర అంశాలకు



సంబంధించిన బేటి బాచావో బేటి పడావో పై తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సిలో డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరు సమానమే అని భావించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అలాగే భ్రుణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే గుర్తింపు రద్దుతో పాటు మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తారన్నారు. అంతేకాకుండా ఫుడ్ ఫోర్టిఫికేషన్, ఎనీమియా ముఖ్త్ భారత్, విటమిన్ ఏ లోపంపై డాక్టర్ స్వాతిసాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిజాముద్దీన్, హెచ్ఇ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో...పోలీసులు, ఆర్టీఏ సిబ్బంది సంయుక్తంగా తాడిపత్రిలో హెల్మెట్ ధారణపై ప్రజల్లో అవగాహన**

**రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా తాడిపత్రిలో బైకు ర్యాలీ నిర్వహణ**

**అనంతపురం ఫిబ్రవరి 04సూర్య న్యూస్** హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ %ఖూా% ఆదేశాల మేరకు తాడిపత్రిలో పోలీసులు, ఆర్టీఏ సిబ్బంది సంయుక్తంగా హెల్మెట్ ధారణపై ప్రజల్లో అవగాహన చేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈరోజు తాడిపత్రిలో ఆర్టీఏ కార్యాలయం నుండీ బస్టాండు కూడలి వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఏఎస్పీ మరియు ఆర్టీఓ ఆధ్వర్యంలో పోలీసులు, ఆర్టీఏ సిబ్బంది హెల్మెట్లు ధరించి బైకులపై ర్యాలీగా వెళ్లారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని... వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చుని గుర్తెరిగి కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు



ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని... ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హెల్మెట్ ధరిస్తామని మిగితా రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటిస్తామని ఏఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు సాయి ప్రసాద్, శివగంగాధర్ రెడ్డిలు మరియు ఎంవిఐ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పేద ప్రజలకు అందేనా..!

### ఉచిత ఇసుక సామాన్య ప్రజలకు అందే వరకు పోరాడుతూనే ఉంటాం

### సిపిఐ ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల పరిశీలన...గండ్రాయి లో సీసీ కెమెరాలు లేకపోవడానికి అంతర్యం ఏంటి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి మండలం జగ్గయ్యపేట మండలాల్లో ఉచిత ఇసుక అడ్డుపెట్టుకొని అక్రమంగా ఇసుకను తెలంగాణకు తరలించి జేబులు నింపుకుంటున్న వారు జర జాగ్రత్తగా ఉండాలని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ దోనేపూడి శంకర్ హెచ్చరించారు.ఈ క్రమంలో భాగంగా మంగళవారం సిపిఐ పార్టీ శ్రేణులతో కలిసి లింగాల ఇందుగు పల్లి రీచ్ లు మరియు గండ్రాయి గరికపాడు రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద పరిశీలించారు.గండ్రాయి సరిహద్దు వద్ద కనీసం సిసి కెమెరాలు కూడా లేవని అదేవిధంగా రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద బారుగేట్లు ఉండాలని అన్నారు. జగ్గయ్యపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉచిత ఇసుక అందజేయాలి అనే సంకల్పంతో ముందుకు అడుగులు వేస్తుంటే అధికార పార్టీకి చెందిన బడా బాబులు అక్రమ మార్గంగా దాచుకో దోచుకో అనే నినాదంతో ముందుకు వెళుతూ తన జేబులు నింపుకోవడానికి పూర్తిస్థాయిలో అవిశ్రాంతంగా పోరాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ క్రమంలో భాగంగానే పలు రీచ్ లు మరియు సరిహద్దు తనిఖీ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని.



ఇప్పటికైనా వెనుక ఉన్న అదృశ్య శక్తులు వక్రబుద్ధితో అడ్డగోలుగా అక్రమ మార్గంలో సంపాదించుకోవాలని ఆలోచనలను మానుకోవాలని హితోపలికారు.అక్రమ రవాణా లేదంటున్న పలువురు ఇప్పటివరకు సుమారుగా 55 కేసులు వరకు అక్రమ ఇసుక రవాణా కేసులు కట్టామని పోలీసులు చెబుతూ ఉన్నారు అంటే.... అక్రమ ఇసుక రవాణా ఉందని చెప్పకనే చెబుతున్నట్లుగా తెలుస్తుందని అన్నారు...సిపిఐ పార్టీ చొరవతో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి నడుం బిగించామని ప్రస్తుత పోరుబాటతో అక్రమార్కులు కొంతమేరకు వెనకడుగు వేశారనికాబట్టి అక్రమార్కులు ఇసుక ద్వారా కోట్లు కొల్లగొట్టాలనే ఆలోచనలకు సెలవు చెప్పాలని. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉధృతస్థాయిలో ఉద్యమాలను చేపట్టి రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద ధర్నాకు దిగడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముట్టి రాయప్ప,ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, అంబాజీ శివాజీ జగ్గయ్యపేట నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి, జూనెబోయిన శ్రీనివాసరావు జగ్గయ్యపేట పట్టణ సిపిఐ కార్యదర్శి,సోనా రాజు,లంక గోవిందరాజులు, కరిసే మధు, మెటికల శ్రీనివాసరావు,అసతుల్లా, భోగ్యం నాగులు, షేక్ జానీ వత్సవాయి మండల సిపిఐ కార్యదర్శి,ఎంద్రపల్లి భాను, తదితరులు పాల్గొన్నారు.

### కాసాని అయిలయ్య స్ఫూర్తితో భూమి పోరాటాలు

## ఉధృతం చేస్తాం

**మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి**

**చర్ల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** బ్రతికినంత కాలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప ప్రజానాయకుడు కాసాని అయిలయ్య అని




సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కొనియాడారు. నాడు బందెల చంటి అధ్యక్షతన మంగళవారం జరిగిన సంస్మరణ సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాసాని అయిలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక భూమి,కూలి పోరాటాలునిర్వహించిన చరిత్ర కాసాని దన్నారు,పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప కమ్యూనిస్టు నాయకుడన్నారు, సుజాతనగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రజలకు సేవ చేసి వారి మన్ననలు పొందాడన్నారు, కాసాని అయిలయ్య స్ఫూర్తితో విప్లవ కార్యాచరణలో సిపిఎం కార్యకర్తలు కదిలి వచ్చి ప్రజా సమస్యల పై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు బందెల చంటి,పొడుపుగంటి సమ్మక్క,పామర్ బాలాజీ సింగ్,తాటి నాగమణి, ఉడుగుల షారోణి, దొడ్డి హరినాగ వర్మ, శ్యామల చంద్రం,వరదల వరలక్ష్మి, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

### మాకు న్యాయం చేయాలంటూ

## నిరసన చేసిన రైతులు

**కొడవలూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు నిరసన చేసిన విడవలూరు, కొడవలూరు రైతులు



రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యం లో.. నిరసన చేపట్టిన రైతులు కొడవలూరు సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చిన రైతులు ఎరువుల కొరత, అధిక పెట్టుబడులతో జరుగుతున్న రైతు ఆత్మహత్యలను నివారించాలన్న రైతులుపండించిన ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్.

### శ్రీ శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయమునకు

## కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి – శోభారాణి

**దంపతులు 1,01,116 రూపాయలు విరాళం**



**అశ్వాపురం ఫిబ్రవరి04 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి – శోభారాణి దంపతులు శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణమునకు విరాళంగా అందజేసినారు. ఈ దంపతులు గతంలో కూడా 25 వేల 116 లు ఆలయ నిర్మాణమునకు అందజేసినారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మర్రి మల్లారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో కిటకిటలాడిన

## సూర్యభగవానుడి ఆలయాలు

**కొవ్వూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలంలో ఉన్న కొవ్వూరు పట్టణంలో సూర్యనారాయణుడి





ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి ఈ సందర్భంగా మంగళవారం రథసప్తమి కావడంతో ఉదయం నుంచే సూర్య భగవానుడికి విశేష పూజలు మరియు పంచామృత అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఆలయంలో న రా ర్య న మ స్కా రా లు చేశారు ఈ సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని సూర్యాష్టకం మరియు ఆదిత్య హృదయ పారాయణం పఠించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు మరియు టోల్గేట్ వద్ద ఉన్న శ్రీ ప్రకృతి రావణ బ్రహ్మ శివాలయంలో రథసప్తమి సందర్భముగా విశేష పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు అనంతరం ప్రకృతి రావణబ్రహ్మ శివాలయం వద్ద అన్నదానాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు అన్నదాన ప్రసాదని స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులైనారు.


# ఇంటిపై విద్యుత్ తీగలు

### పొంచి ఉన్న ప్రమాదం..స్పందించని స్థానిక విద్యుత్ శాఖ అధికారులు..!

### ఇంటికి తగులుతున్న విద్యుత్ తీగలు...సమస్యపై విలేజ్ హెల్పర్ & బిల్ రీడర్ మేకపోతు గాంభీర్యం

**రుద్రవరం ఫిబ్రవరి04 సూర్య న్యూస్ :** విద్యుత్ లైన్ లాగిన కాంట్రాక్టర్ సిబ్బంది తప్పిదం. వెరసి ఓ దళిత కుటుంబానికి విద్యుత్ సప్లై ప్రాణాంతకంగా ప్రమాదం పొంచి ఉంది. నివసించే ఇంటి గోడకు విద్యుత్ తీగలు తగిలి (టచ్ అయ్యి) ఇతరులకు సప్లయ్ ఇచ్చారు. ప్రమాదం పొంచివుంది విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని పిర్యాదు చేసినా స్పందించని నిర్లక్ష్య వైఖరి రుద్రవరం మండలం చిలకలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చోటు చేసుకున్నది. గతంలో ఎప్పుడే గాని ఇటువంటి ప్రాణాపాయ పరిస్థితి తలెత్తలేదు గ్రామంలో ప్రస్తుతం విద్యుత్ స్తంభాలను మార్చి ఇతర చోట పోల్స్ పాతడం వల్ల రెండు నెలలుగా ఇంటికి విద్యుత్ తీగలు టచ్ అయ్యాయిమరో వారం రోజుల్లో లక్ష్మీ నరసింహ స్వామి పారువేట తిరునాళ ఉంది ఇంటికి కలర్స్ వేసుకోవాలన్న బంధు మిత్రులను ఇంటికి పిలుచుకోవాలన్నా పరిస్థితి ప్రాణాంతకంగా పొంచివుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ తీగలు ఇంటికి టచ్ కాకుండా సరి





చెయ్యమని స్తానిక విద్యుత్ సిబ్బందికి అధికారులకు గత రెండు నెలలుగా ఎంత చెప్పినా ప్రాధేయ పడినా తీగలు సర్దుబాటు చేయకపోవడం పట్ల ఎవడు చస్తే మాకేంటి అన్నట్లు వ్యవహరించడం అన్యాయం బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిలకలూరుగ్రామంలో విద్యుత్ ఉద్యోగి వినియోగ దారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ విద్యుత్తు ఏఇ ఎడిఇ కలెక్టర్ కు చెప్పుకున్నా తనను ఎవరేమి చెయ్యలేరు అంటూ నిర్లక్ష్యపు సమాధానంతో విద్యుత్ వినియోగదారుల సహనాన్ని పరీక్షిస్తున్నారు.విద్యుత్ శాఖ సిబ్బంది కాంట్రాక్టర్ సిబ్బంది ఇరువురు కలసి సంయుక్తంగా చేసిన తప్పిదం సరిదిద్దమని ప్రదేయపడితే చూస్తాం చెపుతాం అంటూ రెండు నెలలుగా కాలయాపన చేస్తున్నారు.పెను ప్రమాదం అని తెలిసినా స్పందికపోవడం సమస్యను అధికారులకు వివరించి పరిష్కారానికి కృషి చేయాల్సిన హెల్పర్ %ఊ% బిల్ రీడర్ సమస్యను మరింత జటిలం చేసేలా ప్రవర్తిస్తూ ఎవడు చస్తే మాకేంటి మాకేమీ కాదు అన్న చందంగా వ్యవహరిస్తున్నాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### రథసప్తమి సందర్భంగా సామూహిక

## సూర్యనమస్కారాలు



**గోరంట్ల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం రథసప్తమి సందర్భంగా సామూహిక సూర్య నమస్కారల కార్యక్రమం చేపట్టారు. సిద్ధ సమాధి యోగా ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా యోగా టీచర్ సురేష్ మరియు భక్తవత్సలం గార్ల నేతృత్వంలో 108 సైకిల్స్ సామూహిక సూర్యనమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్ దామోదర్ రెడ్డి, మదన్ మోహన్, పుష్పవతి, ఫోటో స్టూడియో లక్ష్మీనారాయణ, గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై

## రైతులను ప్రోత్సహించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల అధిక లాభాలు వస్తాయని సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులను



ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ నరేంద్ర రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు డిఆర్డిఎ ప్రాజెక్టు శ్రీధర్ రెడ్డి డిపిఎం నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఇచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తున్న తీరుతెన్నులను సమీక్షిస్తూ రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో రైతుల అవగాహన కోసం ఐదు మోడల్ ప్రాజెక్టులు ఎంపిక చేయాలని సూచించారు. ఇందులో అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, హాస్టల్, రెండు మహిళా స్వయం సహాయ సంఘాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మోడల్స్ ప్రాజెక్టులు రైతులకు ప్రేరణగా నిలవడంతోపాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మరింత విస్తరించేందుకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### మహిళను బెదిరించి డబ్బులు వసూలు చేసిన

## నిందితుడు అరెస్ట్



**కొవ్వూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** నగ్న వీడియోలు బయట పెడతానని నిడదవోలు కి చెందిన మహిళను బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి డిమాండ్ కు పంపినట్లు డిఎస్పి దేవకుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం కొవ్వూరు లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నిందితుడు మొత్తం 2 కోట్ల 53 లక్షలు వసూలు చేశారని చెప్పారు ఈ సందర్భంగా బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసి మొత్తం కోటి 81 లక్షల రూపాయల విలువ గల స్థిర మరియు చర ఆస్తులను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

### హలో మాదిగచలో హైదరాబాద్ పోస్టర్ ను రిలీజ్ చేసిన

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** ఈనెల 7వ తేదీన హైదరాబాదులో జరిగే హలో మాదిగ – చలో హైదరాబాద్ లో భాగంగా వెయ్యి గొంతులు, లక్ష డప్పుల



మహాసభ వాల్పోస్టర్లను జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాతంగి దావీదు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతులు మీదుగా పోస్టర్లను రిలీజ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నకిరకంటి వెంకట్, ముండ్లపాటి ప్రసాద్ (మాస్టారు), కారుపాటి డేవిడ్, మారేపల్లి శౌరి, మల్లెల కొండయ్య, మార్కపుడి వంశీ, అన్నెపాక దుర్గా మహేశ్వర రావు, ముండ్లపాటి రాము, బోయ రంజిత్,అన్నెపాక శేఖర్ బాబు, కోట ప్రబోజి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా యన్ యస్ పి యర్ డిగ్రీ కళాశాలలో

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

**హిందూపురం ఫిబ్రవరి0 4సూర్య న్యూస్** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక యన్ యస్ పి యర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో




ఎన్ఎస్ఎస్ విభాగము, రెడ్ రిబ్బన్ క్లబ్, జంతు శాస్త్ర విభాగపు సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థి యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, ఆరోగ్య సమాజాన్ని నిర్మిస్తూ, సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడే అంశాలపై గ్రామీణ ప్రాంతాల వారికి అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలన్నారు.ప్లాస్టిక్ వాడకం,డ్రగ్స్, హాని కలిగించే పొగాకు ఉత్పత్తుల వినియోగంలో సామాన్యులకి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. భోజప్ప, యన్ సి సి ఆఫీసర్ డా. సరస్వతి,యన్ యస్ యస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ అమరేష్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.తదనంతరం క్యాన్సర్ పై అవగాహన సదస్సులో పాలుపంచుకుంటామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

## ఇంటి పన్నులు, కొళాయి పన్నులు చెల్లించాలి

**పిఓపిఆర్డి బాలన్న**



**చిప్పగిరి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** మండలంలో అన్ని గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలందరూ ఇంటి పన్నులను మరియు కొళాయి పన్నులను చెల్లించాలని ఈవోపిఆర్డి బాలన్న పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో యువోపిఆర్డి బాలన్న మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికి సంబంధించి ప్రతి ఒక్కరు పన్నులను చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటి పన్ను, కొళాయి పన్ను వసూలు చేస్తారన్నారు. చెల్లించని యెడల పంచాయతీరాజ్ యాక్ట్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## ఆశ దినోత్సవ కార్యక్రమం

**సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అంకిరెడ్డి**




**రుద్రవరం ఫిబ్రవరి0 4 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ ప్రతినెల మొదటి మంగళవారం ఆశ దినోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఆర్ సి హెచ్ రిజిస్టర్, ఎంసీ డిసి సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, ఎంపీ హెచ్వో శివరామయ్య, సూపర్వైజర్స్, ఏఎన్ ఎం లు ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కే అగ్రహారం బ్రిడ్జి పనుల ను పరిశీలించిన

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి ముక్త్యాల వెళ్లె రోడ్డు ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా



తాతయ్య మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరద నీటిలో ఈ బ్రిడ్జి ఇబ్బందులకు గురైనదని, రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేల మంది ప్రజలు,భక్తులు ఈ బ్రిడ్జి పైనుంచి ముక్త్యాల ప్రయాణం చేస్తూ మరియు కోటిలింగాల క్షేత్రాలకు వెళ్తారు. కనుక ఈ బ్రిడ్జ్ మరమ్మత్తులను పర్యవేక్షిస్తున్నామని కొంత మొత్తం వాణిజ్య సముదాయాల నుంచి C.S.R నిధులు కేటాయించాలని కోరామని, అలాగే కలెక్టర్ శ్రీ లక్ష్మీశా కి కూడా బ్రిడ్జ్ మరమ్మత్తులపై నిధులు మంజూరు చేయాలని కోరియున్నామని,ఇప్పటికే వినతి పత్రం అందజేశామని తెలియజేశారు. శివరాత్రి లోపు ప్రజలకు,భక్తులకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేసి రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో కేటాయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ, వార్డ్ కౌన్సిలర్స్ ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వర రావు, గింజుపల్లి వెంకట్రావు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు మరియు నాయకులు మల్లెల కొండయ్య, దువ్వల రామకృష్ణ, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మండల సమస్యలు పరిష్కారం వైపు తీసుకెళ్తున్న

## మండల జనసేన పార్టీ నాయకులు




**దేవనకొండ ఫిబ్రవరి 04సూర్య న్యూస్** మండల కేంద్రం వద్దె వీధి లో ఎస్సీ కాలనీ మలుపులో మురికి కాలువపై మ్యాన్ హోల్ ఉండింది. దానిపై పైకప్పు లేకపోవడం వలన పిల్లలు, పెద్దలు,వాహనాలు మరియు జంతువులు మ్యాన్ హోల్ కాల్వలో రాత్రిపూట పడి ప్రమాదానికి గురికావడం జరిగినది. ఈ సమస్యను గ్రామపంచాయతీ అధికారులకు రెండు నెలలుగా విన్నవించడం జరిగినది. అందరి సౌకర్యం, ప్రమాద నివారణ కోసం దేవనకొండ జనసేన పార్టీ ఈ సమస్యను పరిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం లోజనసేన పార్టీ నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బి. రామాంజినేయులు, వి. గోవిందు,వి.ధర్మ తేజ,ఆర్ష్ రాజు, వి.బజారి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### మందుబాబుల ఆగడాలతో ఇబ్బంది పడుతున్న

## రోగులు, వైద్య సిబ్బంది

**పులివెందుల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** మందుబాబుల ఆగడాలు ఎక్కువ అవుతుండడంతో రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మండల



పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో ఉండే ప్రాథమిక వైద్యశాల పరిసర ప్రాంతాలలో మద్యం తాగి సీసాలు వేస్తూ, ఆస్పత్రి ఫర్నిచర్ ధ్వంసం చేస్తుండడంతో ఆసుపత్రికి వెళ్లాలంటే వైద్య సిబ్బంది రోగులకు చాలా ఇబ్బందిగా ఉంది అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నల్లపురెడ్డి పల్లె లో మద్యం షాపు రావడం తో మద్యం తాగే వారి సంఖ్య పెరగడంతో పాటు, ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని వైద్య సిబ్బంది వాపోతున్నారు. ప్రాథమిక వైద్యశాల లో మౌలిక వసతులు అన్నీ ఉన్న మహిళలం విధులు నిర్వర్తించలేకపోతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవిస్తూ పిహెచ్సి కేంద్రానికి సంబంధించిన ఫర్నిచర్ ను ధ్వంసం చేస్తున్నారని తద్వారా సిబ్బందితో పాటు కేంద్రానికి వచ్చే రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ ఒక వాచ్మెన్ ను కేటాయించి తమకు రక్షణ కల్పించాలని మహిళా సిబ్బంది కోరుతున్నారు. ప్రజలకు సేవలు చేస్తున్న తమకు ఇలాంటి చర్యలు బాధిస్తున్నాయని తక్షణమే ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు స్పందించి రక్షణ కల్పించాలని తద్వారా మేము కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలు ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంతి దాతకు కైమోడ్పులు

**క్రెడో పాఠశాలలో ఘనంగా రథసప్తమి వేడుకలు**








**కర్నూలు ఫిబ్రవరి 04సూర్య న్యూస్** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ.తాండ్రపాడులోని క్రెడో పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె.నాగరాజు వివిధ రకాల యోగాసనాలను విద్యార్థులతో ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ యోగాసనాల సాధన వలన శరీరానికి అవసరమైన శక్తితో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీలతో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### నీటి సమస్య తలెత్తకుండా...

## ముందస్తు చర్యలు



**హిందూపురం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** స్థానిక రూరల్ మండలం తూముకుంట గ్రామ పంచాయతీలో వేసవిలో నీటి సమస్య ఉత్పన్నం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పంపు సెట్ మరమ్మతు పనులను ఏఈ ఆర్డబ్ల్యూఎస్ వేణుగోపాల్ ,పంచాయతీ కార్యదర్శి కెంచ రాయప్ప, గ్రామ సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప లు మంగళవారం పంపు సెట్ మరమ్మతు పనులను చేపట్టారు. రాబోవు వేసవి కాలంలో నీటి సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని వృధాచేయడం ద్వారా వచ్చే అనర్థాల గురించి వివరించారు.

### శ్రీరంగాపురం, ఢీకొట్టాల గ్రామాల సమీపంలో


## క్షుద్ర పూజలు

**భయాందోళనలో గ్రామస్తులు**

క్షుద్ర పూజలు జరిగిన ప్రాంతంలో ముగ్గులు వేసిన దృశ్యం



**రుద్రవరం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** మండలంలోని శ్రీరంగా పురం డి కొట్టాల గ్రామాల సమీపంలో క్షుద్ర పూజలు జరిగినట్టు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు తెలుగంగ 17వ ఉపకాలవ లో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పసుపు



,కుంకుమ, నిమ్మకాయలు, పూలు, బియ్యం, తదితర వస్తువులతో ముగ్గు వేసినట్లు తెలిపారు. ఈ ముగ్గు మనిషి ఆకారంలో ఉన్నట్లు తెలిపారు. క్షుద్ర పూజలు గుప్తనిధుల కోసం చేశారా లేక ఎవరికైనా హాని తలపెట్టడానికి చేశారా అనే అనుమానం ప్రజలు వ్యక్తం చేశారు. క్షుద్ర పూజలు జరిగిన ప్రాంతంలో పంట పొలాలు ఉండడంతో రైతులు ఆ ప్రాంతానికి వెళ్లి వ్యవసాయ పనులు చేసుకోవడానికి రైతులు భయపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇలా క్షుద్ర పూజలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

### వాహనదారులు సీటు బెల్టు, హెల్మెట్ లతో

## ప్రయాణం సుఖవంతమవుతుంది : జిల్లా ఎస్పీ రత్న







**ధర్మవరం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** వాహనదారులు సీటు బెల్టు, హెల్మెట్లతో ప్రయాణం చేస్తే సుఖవంతమైన ప్రయాణం అవుతుందని జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో జాతీయ రహదారి మాస ఉత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని రెండవ పోలీస్ స్టేషన్ వద్ద నుండి రైల్వే ఓవర్ బ్రిడ్జి కళాజ్యోతి సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ గాంధీనగర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ బైకు ర్యాలీలో పట్టణములోని సీఐలు, డి.ఎస్.పి హేమంత్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బందిలు కూడా ద్విచక్ర వాహనంలో ర్యాలీగా రావడం జరిగింది. అనంతరం ఎస్పీ రత్న మాట్లాడుతూ సీటు బెల్ట్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరగడంతో పాటు మరణాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. అదేవిధంగా డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించుట సెల్ఫోన్తో డ్రైవింగ్ చేయుట ఎంతో ప్రమాదకరమని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలైనా మైనర్లకు టూవీలర్లు ఇచ్చి, వాహనాలు నడిపించినచో జరిమానా తో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి వాహనదారులు నియమ నిబంధనలు పాటించి ప్రమాదరహిత ప్రయాణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి హేమంత్ కుమార్, ట్రేని డిఎస్పీ పావని, వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ 2 టౌన్ సిఐ రెడ్డప్ప, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, ఎస్సైలు, బ్రేక్ ఇన్స్పెక్టర్, తాడిమర్రి ఎస్సై, సచివాలయ మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గండి నిత్యాన్నదానానికి

## దాత విరాళం

**నిత్యాన్నదాన అభివృద్ధికి తోడ్పాటు అందించండి**



**వేంపల్లె ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిత్యాన్నదానానికి దాత విరాళం అందజేసినట్లు ఇఓ జె.వెంకటసుబ్బయ్య తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరుకు చెందిన దాత వెంకటరెడ్డి, కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ. 50,116 లు అర్చకుడు కేసరిస్వామి, మాజీ ఛైర్మన్ వెంకటస్వామి లకు అందజేశారు. నిత్యాన్నదాన అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలని ఇఓ కోరారు.

# క్రికెట్ స్టేడియం ఎదుట ఉద్యోగుల నిరసన

**మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదంటూ ఆవేదన**

**పులివెందుల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప జిల్లా పులివెందులలో నిర్వహిస్తున్న క్రికెట్ స్టేడియంలో పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని స్టేడియం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12 మంది సిబ్బందిని విధుల్లోకి చేర్చుకున్నారని గత మూడు నెలలుగా ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కుమార్ జీతాలు ఇస్తామని చెబుతున్నారు తప్ప జీతాలు ఇవ్వడం లేదని రాష్ట్రంలో ఉన్న అన్ని క్రికెట్ స్టేడియాలలో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు ఇస్తున్నారు. పులివెందులలో పనిచేస్తున్న మాకు మాత్రం ఇవ్వడం లేదని అన్నారు. మేము దూర ప్రాంతాల నుండి వచ్చి పులివెందులలో నివాసం ఉండి ఇక్కడ జాబు చేస్తున్నామని ఇప్పుడు జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని కావున మాకు దయచేసి జీతాలు మంజూరు చేయాలని అన్నారు. నేడు పులివెందుల క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న ఇన్చార్జిని సిబ్బంది వివరణ కోరగా ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్న విషయం నిజమేనని ఇదే విషయాన్ని నేను అసోసియేషన్ కార్యదర్శికి తెలపగా ఇస్తామని చెబుతున్నాడు తప్ప ఇవ్వడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భవాని, షాహిదా, పుష్పావతి, అనురాధ, లక్ష్మీనరసింహులు, రామాంజనేయరెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, రామకృష్ణ, తిరుమలయ్య, మల్లికార్జున, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



సూర్య వెలుగు
బుధవారం 05 ఫిబ్రవరి, 2025

# మగ్దూం నేటి తరానికి ఆదర్శం

**మగ్దూం మొహియుద్దీన్ లాంటి అభ్యుదయ భావాలు ప్రతి ఒక్కరూ కలగి ఉండాలి**

**ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి**

**పులివెందుల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమాలకు ఆద్యులు గా, అభ్యుదయ రచయితలుగా,కవిగా, నటులు గా, నిస్సహాయుల ఆశా జ్యోతిగా





వారు ప్రజలను చైతన్యవంతం చేసిన యోధుడని కొనియాడారు. జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల, ఇస్లాంపురం, పులివెందుల నదు మగ్దూం మొహియుద్దీన్' 117 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భం ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మగ్దూం మొహియుద్దీన్ 4 ఫిబ్రవరి 1908 న జన్మించారని,తను స్వాతంత్ర్య సమరయోధుడిగా, మహాకవిగా, కార్మిక నాయకుడిగా,నటలులుగా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరిగా , శాసనసభ,మండి సభ్యులు గాను, ఎన్నో కార్మిక, కర్షక , ఉద్యోగ సంఘాల ఏర్పాటు కు ఆద్యుడై వారి హక్కుల సాధన కోసం పోరాడిన పోరాట యోధుడని, అలా స్థాపించిన ఉపాధ్యాయ సంఘమే నేటి ఎస్టియూ సంఘమని కొనియాడారు. “నిజాం నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడిన గొప్ప పోరాట యోధుడుని,తను నిరుపేద కుటుంబంలో జన్మించి బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫోటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడని, పత్రికల్లో పనిచేశాడని, కవిగా,నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యారని 1934లో బెర్నార్డ్ షా నాటకానికి ‘హొష్ కె నా ఖూన్’ అనే ఉర్దూ అనుసరణ వ్రాసి రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించారు. “రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని..!” అనే ఇక్బాల్ కవితను నినదించి ఉద్యమించేవారని పేర్కొన్నారు. మగ్దూం మొహియుద్దీన్ గారి పోరాట జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని పోవాలని, కులాల, మతాల,వర్గాల కు అతీతంగా.. కార్మిక కర్షక,ఉద్యోగ, ఉపాధ్యాయ, బడుగు బలహీనల,మహిళల హక్కుల కై ఉద్యమించాలని వారి ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్, సనావుల్లా, యూయూనస్, ఇక్బాల్, నరసింహాలు మరియు విద్యార్థులుపాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని గెలుపుకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**రాష్ట మంత్రి సుభాష్**

**ఉమ్మడి గుంటూరు, కృష్ణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యవహరించవలసిన అంశాలపై చర్చ**

**గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ దిశ నిర్దేశం చేశారు**

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని టీడీపీ కార్యాలయంలో కూటమి అభ్యర్థుల సమావేశం జరిగింది. ఇంచార్జి మంత్రి మరియు









కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర,ఉమ్మడి గుంటూరు, కృష్ణ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి ఆలపాటి రాజా ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. నియోజక వర్గాల కూటమి నాయకులతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ ముఖ్య అతిధులుగా పాల్గోనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఏర్పడిందని గత ఎన్నికల్లో వైసీపీని గుణపాఠం చెప్పడానికి అన్ని వర్గాల ప్రజలు అందరూ ఏకమై వైసీపీని ఓడించామని గత వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగులకు రైతులకు విద్యార్థులకు కార్మికులకు గత వైసిపి అన్యాయం చేసిందని అభివృద్ధి సంక్షేమం అందించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ద్వారానే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు నిరుద్యోగులకు 20 లక్షల ఉపాధి అవకాశాల కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దావోస్ నుండి కంపెనీలు తరలి వస్తున్నాయని రాష్ట్ర రాజధాని అభివృద్ధి చెందాలన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రానున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ దిశగా ఓటరుగా ఉన్న ఉపాధ్యాయులతో ప్రతి ఒక్కరూ కలిసి కూటమి అభ్యర్థిత్వాన్ని గెలుపుకు ప్రతి ఒక్కరి కృషి ఉండాలని రాష్ట్ర మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు కొనకోళ్ల నారాయణ హాజరైన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము,కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా,బోడె ప్రసాద్ కార్పొరేషన్ చైర్మన్లు, కొమ్మారెడ్డి పట్టాభిరాం, మర్రి రెడ్డి శ్రీనివాసరెడ్డి, గోనుగుంట్ల కోటేశ్వరరావు, గొట్టిముక్కల రఘు, మూడ చైర్మన్ మట్టా ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజాబాబు జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ కూటమి నాయకులు పాల్గోన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

# 68వ వార్షికోత్సవ తిరునాళ్ల మహొత్సవ వేడుకలు





**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజకవర్గంలో ఉండడం తన పూర్వజన సుకృతంగా భావిస్తున్నానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో అమ్మవారి ఉత్సవాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయపద్ధంగా వేద పండితులచే పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# జ్ఞానమే అమృతం- దానికోసం నిరంతరం శోధించాలి

**శ్రీశ్రీశ్రీ కమాలానంద భారతి స్వామీజీ విద్యార్థులకు అనుగ్రహ భాషణం**

**ఇండస్ -మాంటిస్సోరి విద్యాసంస్థలలో గుభాళించిన సంస్కృతీ పరిమళం**

**కర్నూలు ఫిబ్రవరి 04సూర్య న్యూస్** విద్య అంటే కేవలం ఉపాధి కోసమే కాకుండా, సమాజహితానికి ఉపయోగపడే జ్ఞాన సముపార్జన చేయాలని గన్నవరం భువనేశ్వరి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ విద్యార్థులకు అనుగ్రహ భాషణం చేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇండస్ – మాంటిస్సోరి పాఠశాలల క్రీడా ప్రాంగణంలో దాదాపు మూడు వేల మంది విద్యార్థులతో సామూహిక నమస్కారములు అత్యంత శ్రద్ధా భక్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ్య స్వామీజీ విద్యార్థులకు అవసరమైన అనేక విషయాలను ఉటంకించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి –ఇండస్ పాఠశాలల కరెస్పాండెంట్ కె.ఎన్.వి. రాజశేఖర్, మాంటే – మైన్స్ ఇంటర్నేషనల్ పాఠశాలల కరెస్పాండెంట్ డాక్టర్ కె.ఎన్.వి. గాయిని రాజశేఖర్, ఇండస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి విల్సన్, ఇండస్







కార్య నిర్వాహక అధ్యక్షులు విల్సన్ అగస్టిన్, ప్రధానోపాధ్యాయిని కిరణ్మయి, సి.బి.ఎస్.సి. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, యోగా మాస్టర్ పి. శ్రీనివాసులు, గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, పాలాది సుబ్రహ్మణ్యం, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** మండలం లోని కామనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా మీటింగ్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ



సమావేశం లో సిబ్బందికి క్యాన్సర్ వ్యాధి ఎలా వ్యాపిస్తున్నది నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి తెలిపారు. అనంతరం జరిగిన ర్యాలీ లో ప్రజలు ఆరోగ్య కరమైన జీవన శైలి ద్వారా మరియు ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చు అని ఆరోగ్యం అలవాట్ల ఆహారం పై తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి అవగాహన ప్రజలకు కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమం లో సీ హె చ్ ఓ కృష్ణమ్మ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మురళీ ధర్ సూపర్ వైజర్ చంద్రకళ హెల్త్ అసిస్టెంట్ లు సీ హె చ్ ఓ లు ఏ యన్ యం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలపై అత్యాచారానికి పాల్పడే

# నిందితులను ఉరితీయాలి

**ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి డిమాండ్**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 40 సూర్య న్యూస్** మహిళలపై అత్యాచారానికి పాల్పడే నిందితులను వెంటనే ఉరి తీయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ.) ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామి నిలు డిమాండ్ చేశారు.



అయోధ్యలో ఈనెల 2న ఒక దళిత యువతిపై అత్యాచార సంఘటన చోటు చేసుకోవడం సభ్య సమాజానికి సిగ్గుచేట న్నారు. 22 ఏళ్ల ఓయువతి గురువారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని,శనివారం మృతదేహాన్ని పోలీసులు అత్యంత దారుణమైన స్థితిలో గుర్తించారని,కాళ్లు చేతులు విరగ్గొట్టి కళ్ళు పీకి, మర్మాంగాల్లో కర్ర ఉన్నట్లు తేలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత భయానకంగా ఆ మహిళను హింసించి,అత్యాచారానికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్యాచారాలకు పాల్పడిన నిందితులను తక్షణం విచారించి, ఉరిశిక్ష వేస్తేనే తప్ప ఇలాంటి దాడులు ఆగవన్నారు. పశ్చిమ బెంగాల్ లో డాక్టర్ హత్య కేసులో మహిళా, విద్యార్థి సంఘాలు ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ, దేశంలో ఏదో ఒక చోట మహిళలు లైంగిక దాడులు, అత్యాచారాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశం,రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం మహిళలకు ఏ విధమైన రక్షణ కల్పిస్తుందో జరిగిన సంఘటనలు తేట తెల్లం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇటీవల కొవ్వూరులో ఇంటర్ చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడి జరిగి,హత్యా ప్రయత్నానికి పాల్పడిన వారిని కూడా కఠినంగా శిక్షించాలన్నారు. గుంటూరులో 65 సంవత్సరాలు వద్దురాలపై అత్యాచారం చేసిన యువకుడు పైన కూడా కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. చిన్న పిల్లలు,మహిళలు పైన జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే విధంగా కఠినమైన చట్టాలను చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరి 10 వ తేదీన జాతీయ నులి పురుగుల

# నిర్మూలన దినోత్సవం

**1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చూడాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** విద్యార్థులందరూ తప్పనిసరిగా నులి పురుగులు నివారించే అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆయా



శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని సంబంధిత విద్యాశాఖల అధికారులు, ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.. 1886 అంగన్వాడీ కేంద్రాలు, 2231 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 103 జూనియర్ కళాశాలలు, 22 ఐటిఐ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.. ఫిబ్రవరి 10 వ తేదీన మండల స్పెషల్ ఆఫీసర్లు, మునిసిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1సం. నుండి 19 సం.ల లోపు చిన్నారులకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల ఉన్న వారికి ఒక మాత్ర వేసుకోవాలన్నారు. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల చదువులో ఏకాగ్రత లోపించడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ జరుగుతుందని, ఒక వేళ ఈ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మళ్ళీ మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఈనెల 17వ తేదీన అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించండి

**విద్యాశాఖ మంత్రిని కలిసిన జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి**



**వేంపల్లె ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి కోరారు. ఆ మేరకు ఉండవల్లిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల గుర్తింపుని 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు, అగ్నిమాపక నిరభ్యంతర సర్టిఫికెట్ గడువును కూడా పెంచాలని విన్నవించారు. అలాగే ఉపాధ్యాయుల సంక్షేమం, లీజు డీడ్ రిజిస్ట్రేషన్, తెలుగు మీడియం అనుమతి పొందిన పాఠశాలలకు ఆంగ్ల మాధ్యమంగా మార్పు తదితర అంశాలపై మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి లోకేష్ అన్ని అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయం తుసుకోంటామని హామీ ఇచ్చారని రమణారెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గౌరవాధ్యక్షుడు ఎన్.సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# రీ సర్వేలో పకడ్బందీగా నిర్వహించండి

**రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**హొళగుంద ఫిబ్రవరి 04 సూర్య న్యూస్:** రీ సర్వేను అధికారులు పొగన్ తీయగా నిర్వహించి రైతుల నుండి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి రీ సర్వే రిపోర్టులను రైతులకు అందించాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మండలంలోని రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన పెద్దహ్యట గ్రామంలో జరుగుచున్న రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అనంతరం రీ సర్వే సంబంధించిన అంశాలపై చిన్నహ్యట గ్రామసచివాలయంలో అధికారులతో చర్చించరు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ నిజాముద్దీన్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ (ఇన్చార్జి) శ్రీనివాసులు, వీఆర్వో ప్రహల్లాద, సచివాలయం సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**హొళగుంద తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆదోని సబ్ కలెక్టర్...** హొళగుంద తహశీల్దార్ కార్యాలయాన్ని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డు రూమును పరిశీలించి రికార్డులు భద్రంగా ఉంచుకోవాలని పలు రికార్డులపై ఇప్పటికే ఎన్నో ఫిర్యాదులు అందాయని రికార్డుల విషయంలో అధికారులు భద్రంగా ఉండేలా చూడాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన ప్రతి ఒక్క రికార్డును సురక్షితంగా చూసుకునే బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. రికార్డులు తారుమారు జరిగితే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్,డీటి,వీఆర్వో లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తా

**వైకాపా మండల ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్**



**వేంపల్లె ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామని వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ అన్నారు మంగళవారం వైకాపా మండల నూతన కమిటీని ప్రకటించారు ఉపాధ్యక్షునిగా కె.రవిశంకర్ గౌడ్ ని అధిష్టానం నిర్ణయించింది గతంలో రవిశంకర్ గౌడ్ యువజన విభాగానికి కన్వీనర్ గా పనిచేశారు ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, పార్టీ అధిష్టానం నిర్ణయాలకు అనుగుణంగా పని చేస్తామన్నారు వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు సమిష్టిగా పోరాడుతామన్నారు.

# అక్రమ మద్యం కేసులో ఇద్దరు ముద్దాయిలకి జైలు శిక్ష

**గోరంట్ల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమ మద్యం తరలిస్తున్న కేసులో ఇద్దరు ముద్దాయి ల కి శిక్షణ విధిస్తూ పెనుకొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి




బుజ్జప్ప తీర్పును వెల్లడించినట్లు గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గోరంట్ల మండల పరిధిలో 2020 జూన్ 20 న కార్ణటక రాష్ట్రం నుండి శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గోరంట్ల పట్టణం ఆంజనేయ స్వామి కాలనీకి చెందిన టి ఆర్ మంజునాథ్, వడ్డే రామాంజనేయులు ఇరువురు అక్రమంగా మద్య తరలిస్తుండగా అప్పటి గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ సిబ్బంది ముద్దాయిని పట్టుకొని గోరంట్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. పెనుకొండ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారని, గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ ఆధ్వర్యంలో కోర్టు పిసి కె. భాస్కర్,నారాయణ స్వామి లు సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగా ఎపిపి శామల వాదనాలతో నేరం రుజువు కావడంతో ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ జడ్జి బుజ్జప్ప ముద్దాయి అయిన టి ఆర్ మంజునాథ్, వడ్డే ఆంజనేయులు ఇరువురికి, ఒక్క సంవత్సరం జైలుశిక్ష, రెండులక్షల జరిమాన విధించినట్లు గోరంట్ల పోలీసు ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ తెలియజేశారు.

## అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్న

# కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం

**ఏలూరుఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు అడ్వకేట్ తో సంప్రదింపులు**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** సర్వే నంబర్ల ఆధారంగా కాంటూరు సరిహద్దులు నిర్ణయించకుండా కొల్లేరు ప్రాంత ప్రజల జీవనాధారం దెబ్బతీసే విధంగా



77 వేల ఎకరాల్లో ఇష్టానురాజ్యంగా చేపట్టిన విధ్వంసంపై అత్యున్నత న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించే దిశగా కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం కార్యచరణ రూపొందించింది. దీనిలో భాగంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు మంగళవారం సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డిని కలిసి సంప్రదింపులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేయకుండా కొల్లేరు ప్రాంత ప్రజల పొట్ట కొట్టిన విషయాన్ని, కొల్లేరు ప్రాంతంలో ఆక్రమణలు లేకపోయినప్పటికీ గత ప్రభుత్వ పెద్దలు తెరవెనక ఉండి కొందరు వ్యక్తులతో న్యాయస్థానంలో కేసులు వేయించడం వల్ల ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎంపీ మహేష్ కుమార్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వర రెడ్డికి వివరించారు. కొల్లేరు ప్రాంత ప్రజల జీవనానికి ఇబ్బందులు ఎదురైతే తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా పేర్కొన్న నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజల తరఫున న్యాయస్థానంలో వాదనలు వినిపించి వారికి న్యాయం చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రాంతంలో ధ్వంసం చేసిన 15 వేల ఎకరాల జిరాయితీ భూములు వెనక్కి ఇవ్వడంపై ఒక రిట్ పిటిషన్, తమకు న్యాయం చేయాలని కోరుతున్న కొల్లేరు ప్రాంతంలో దీర్ఘకాలికంగా నివసిస్తున్న ప్రజలకు తరుపున మరొక రిట్ పిటిషన్ దాఖలు చేయడానికి అవసరమైన నివేదికలను ఎంపీ మహేష్ కుమార్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డికి అందజేశారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు న్యాయ సహాయం అందించడానికి ముందుకు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అసెంబ్లీలో మరోసారి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి అంగీకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ అడ్వకేట్ ను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు సైదు సత్యనారాయణ, నంబూరి శివాజీ రాజు, బలే యేసు రాజు, కొల్లి వరప్రసాద్ (బాబి), ఘంటసాల మహాలక్ష్మి రాజు, బికేఎం నాని, తదితరులు ఉన్నారు.

# ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

**కొడవలూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి కోరారు. ఆమె



మంగళవారం నాడు కొడవలూరు మండలం లో ని మిక్కిలంపేట గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొనీ మాట్లాడారు. రైతులకు పంట నమోదు యొక్క ఆవశ్యకతను వివరించి ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకొని బయోమెట్రిక్ పూర్తి చేసుకోవాలని సూచించడం జరిగింది. పంట పొలాలను ఆమె పరిశీలించి పాము పొడ తెగులు ఆశించి ఉందని దాని నివారణకు హెక్సా కొనజోల్ రెండు మిల్లీ లీటర్లు లెటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. వరి లో చిరు పొట్ట దశలో ఉన్నప్పుడే మాని పండు తెగులు నివారణకు ప్రో పి కోన జోల్ 25%%జుజ% మందు ఒక మిల్లి లీటర్లు లీటర్ నూటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవి ఓ పి వెంకట్రావు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు సిహెచ్ .వంశీకృష్ణ, జి. మౌర్య పాల్గొన్నారు.

## కోరిన వారికి కొంగుబంగారంగా నిలిచిన మహా మహిమాన్వితుడు

# శ్రీ హొలగుంద సిద్దేశ్వరుడు

**కొండ గుహల్లో వెలసిన శ్రీ సిద్దేశ్వరుడు**

**హొళగుంద ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** కోరిన వారి కోర్కెలను తీరుస్తూ కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలిచిన శ్రీ సిద్దేశ్వర స్వామి హొళగుంద మండల కేంద్రంలోని కొండ గుహల్లో స్వయంభువుగా వెలసి మహా మహిమాన్వితుడుగా అందరినీ తన చల్లని చూపులతో వారికి దర్శనమిచ్చే కలియుగ దైవం శ్రీ హొళగుంద సిద్దేశ్వర స్వామి. ఇలాంటి మహిమలు గల సిద్దేశ్వరుని మహారథోత్సవం కార్యక్రమం మండల కేంద్రం నందు ఫిబ్రవరి 7వ తేదీన భక్తజన సందోహం మధ్య జరగనుంది. దీనికి ముందుగానే ఫిబ్రవరి 1వ తేదీన కంకణ ధారణతో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు అంకురార్పణ జరిగింది.దీంతో పాటు జరిగే రథోత్సవం ఉత్సవాలలో భాగంగా నంది ఉత్సవము, గజోత్సవము వైభవంగా జరుగుతాయి. అనంతరం మహ రథోత్సవ కార్యక్రమం వేలాదిమంది భక్తుల నడుమ వైభవంగా సాగనుంది. రథోత్సవ ఉత్సవాలలో ప్రత్యేకమైన లంకాదహన కార్యక్రమము ఈనెల 8వతేదీన సిద్దేశ్వరస్వామి ఆలయం పరిసర ప్రాంతాలలో ఘనంగా జరగనుంది. రథోత్సవ ఉత్సవాలకు సంబంధించి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ, అమరగౌడ,శివన్న గౌడ్ ,రాజా సిద్దార్థ గౌడ్ లు ఇప్పటికే అన్ని ఏర్పాట్లలో తలమునకలయ్యారు. శ్రీ సిద్దేశ్వర స్వామి సన్నిధానం ఎంతో మహిమాన్వితంగా పేరెన్నికగొంది. జిల్లాలోనే మారుమూల మండలం హొళగుంద ,కర్ణాటక సరిహద్దు ప్రాంతం. మండల కేంద్రం హొళగుంద నందు వెలిసిన శ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయానికి 400 సంవత్సరాల క్రితం చరిత్ర ఉంది.ఇక్కడ స్వామి ఆంధ్ర,కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల భక్తుల నుండి ప్రతినిత్యం పూజలు అందుకుంటున్నారు. గత 58 సంవత్సరాల క్రితం ఆర్కియాలజీ విభాగం వారు గ్రంథస్తం చేసిన ఆలయ చరిత్ర వివరాలు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం ధార్వాడ యూనివర్సిటీలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం మాఘమాసం శుద్ధదశమి రోహిణి నక్షత్రం నాడు జరిగే రథోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివస్తారు. రథోత్సవ ఉత్సవాలలో ప్రత్యేకమైన లంకాదహన కార్యక్రమానికి సుమారు 6 లక్షల రూపాయలు వెచ్చించి రకరకాల, రంగురంగుల బాణాసంచా కాలుస్తూ ప్రేక్షకులను అలరించడం ఇక్కడి ఆనవాయితీ. శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో భాగంగా గతకొన్ని సంవత్సరాలుగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. కర్ణాటక



సరిహద్దు ప్రాంతం కావడంతో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బయలు నాటకములు, గడి నాడు కన్నడ కళా యువక సంఘం ఆధ్వర్యంలో హొళగుంద కన్నడ నాటికి అభిమాన కళాకారులచే లంకా దహనం రోజు రాత్రి, కన్నడ నాటకమును ప్రదర్శించడం జరుగుతుంది.

**400 సంవత్సరాల ఆలయ మహిమాన్విత సిద్దేశ్వరుని చరిత్ర …** స్వయంభువుగా వెలసి మండలకేంద్రంలోకొలువై, విశేష పూజలు అందుకుంటున్న సిద్దేశ్వర స్వామి మహ రథోత్సవం వెనుక 400 సంవత్సరాల చరిత్ర కనిపిస్తుంది. రథోత్సవ నిర్వహణను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ కుటుంబ సభ్యులు గత కొన్ని వందలాది సంవత్సరాలుగా తమ సొంత ఖర్చులతో ఉత్సవాలను ఘనంగా ఏమీ లోటు లేకుండా జరుపుతారు. పూర్వం కాలంలో ఆలయ ధర్మకర్త వంశీకులైన కొట్రేగౌడకు కలలో కనిపించిన సిద్దేశ్వరుడు తాను కొండ గుహలలో స్వయంభువుగా వెలిసి ఉన్నానని, తనకు ఆలయం నిర్మించి పూజలు జరపాలని సిద్దేశ్వరుడు కోరారు. మరుసటి రోజు ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశానికి వెళ్లి వెతకగా అక్కడి గుహ ప్రాంతాలలో స్వయంభువుగా వెలసిన ఈశ్వరలింగం కనిపించడంతో ఆనందాశ్చర్యాలతో పరవశించి ఆలయం నిర్మించి నాటి నుండి పూజలు నేటి వరకు జరుగుతూనే ఉన్నాయి. కొట్రేగౌడ ఆలయాన్ని నిర్మించగా ఆయన కుమారుడు అమర గౌడ ఆలయ ప్రతిష్టను ఇనుమడింపచేస్తూ, ఆలయ గోపురాన్ని 165 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టి మహారథాన్ని తయారుచేయించి రోహిణి నక్షత్రం, మాఘ శుద్ధ దశమి నాడు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అంతేకాకుండా నాటి బ్రిటిష్ గవర్నమెంట్ నందు కూడా వీరి కుటుంబీకులు ఎన్నో సేవలు అందిస్తూ ఉండటంతో అప్పటి బ్రిటిష్ యువరాణి వీరికి "రాజా"అన్న బిరుదును కూడా బహుకరించినట్లు చరిత్ర చెబుతోంది. అంతేకాకుండా వీరు రాచరిక పరిపాలన చేస్తూ ఆనాడు చుట్టుపక్కల గ్రామాల్లోనే కాక హొలగుంద హాలహరి మండలాలలో సైతం వేలాది ఎకరాల భూమిని నాటి ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారని, అందులో అప్పట్లో ఉన్న ప్రభుత్వాలు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించటమే కాక ఎన్నో ఎకరాలు విరాళంగా ఇచ్చిన ఘనత కూడా నాటి కొట్రే గౌడ కుమారుడు,అమర గౌడ వంశీకుల సొత్తుగా మారింది. విరాళ దాతలుగా కాకుండా వారి కుటుంబ సభ్యులు నేటికీ సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి వ్యవహరించటం హొలగుంద మండలానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేవిగా ఉన్నాయి. మహారథోత్సవ వేడుకలకు గ్రామాల్లోని భక్తులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుండి వేలాదిగా వచ్చి రథోత్సవ వేడుకలతో పాటు లంక దహన కార్యక్రమానికి హాజరై వసంతోత్సవంతో రథోత్సవ వేడుకలు ముగియడంతో భక్తులు తరించి పోతారు. ఈ రథోత్సవ ఉత్సవాలకు వివిధ పార్టీల నాయకులు సైతం వచ్చి స్వామివారిని దర్శించుకోవటం ఇక్కడి విశేషం.


**రథోత్సవ వేడుకలకు భద్రతా ఏర్పాట్లు…** రథోత్సవ వేడుకలను తిలకించేందుకు వేలాదిక భక్తులు తరలిరావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలువది రంగమ్మ, మరియు ఆమె తనయుడు చలువాది పంపాపతి, పంచాయితీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, అలాగే ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి వెంకట్రామయ్య, ఆలూరు సిఐలతో పాటు హొళగుంద ఎస్సై బాల నరసింహులు, ట్రైనీ ఎస్ ఐ ఎస్ మహబూబ్ బాషాలు అలాగే పోలీసు సిబ్బంది సైతం తగు భద్రత ఏర్పాట్లను దగ్గరుండి నిర్వహించటం జరుగుతుంది.

# రాష్ట్రంలో కూటమి అరాచక పాలన నడుస్తుంది

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది**

**త్వరలో అరికెరకు జగన్మోహన్ రెడ్డి...ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ అరాచకాలపై పోరాటం చేస్తామని, ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు.



మంగళవారం తాడేపల్లి లో వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి ఆలూరు నియోజక వర్గంలో పార్టీ కార్యకర్త లకు ఉన్న సమస్యలను వివరిస్తూ,అందులో భాగంగా ఆలూరు తాలూకా అరికేర గ్రామంలో కుటమి ప్రభుత్వ నాయకుల చేతిలో హత్య కు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న గురించి జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. ఆ విషయం పై వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు స్పందిస్తూ వైస్సార్సీపీ పార్టీ కురువ ఈరన్న కుటుంబనికి అన్ని విధాలుగా తోడుగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా తాను కూడా త్వరలో కురువ ఈరన్న కుటుంబని పరామర్శిస్తాను అని చెప్పినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ సమస్యలు గురించి తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు అందరూ పార్టీ అభివృద్ధి కోసం పార్టీ కోసం పనిచేయాలని, రాబోయే రోజుల్లో మన పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

## ఆలూరు మోడల్ హాస్టల్లో చౌకీదారు ఉద్యోగం కోసం

# మాజీ చౌకీదారు బూర్ల సుశీల ఆందోళన

**ఆలూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ఆలూరు మోడల్ హాస్టల్ నందు చౌకీదారు ఉద్యోగం కోసం గతంలో అధికారులపై ఫిర్యాదు ఇచ్చిన లక్ష్మీదేవి పై అదే ఉద్యోగం చేస్తున్న మాజీ




చౌకీదారు బూర్ల సుశీల మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పనిచేయటం మానే రాజీనామా పత్రం ఇచ్చి,తిరిగి అదే ఉద్యోగం మళ్ళీ తనకే కావాలని పట్టు పడటం ఏంటని అంతేకాకుండా ఈ వ్యవహారంపై ఆలూరు మోడల్ హాస్టల్ ఉద్యోగులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటం ఆపై మళ్ళీ రావటం చూస్తే తనకు ఇష్టం వచ్చిన విధంగా ఉద్యోగం చేయాలని అధికారులపై ఒత్తిడి తెచ్చిందని అలాంటి వారిని తిరిగి ఎలా ఉద్యోగం ఇస్తారని బూర్ల సునీత ఆవేదన వ్యక్తం చేశారు. తనను ఉన్నఫలంగా ఉద్యోగంలో నుండి తొలగించటం అన్యాయమని తనను కాక మరే ఇతరులను చౌకీదారు ఉద్యోగంలో చేర్చుకుంటే ఆందోళన చేపడుతానని ఆమె అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు సత్వర చర్యలు చేపట్టి తనకు న్యాయం చేయాలని ఆమె ఉన్నతాధికారులను కోరారు.

# హైదరాబాద్ లో ఫిబ్రవరి 7 జరిగే లక్షల డప్పులు,వేల గొంతుకలు

**మాదిగల సంస్కృతి భారీ మహా ప్రదర్శన గోడ పోస్టర్లు రిలీజ్ చేసిన యాడికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు**

**యాడికి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి గుడి ఆవరణములో మండల ఎంఆర్పిఎస్ నాయకులు హైదరాబాదులో ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్షల డప్పులు, వేల గొంతుకలు గోడ పోస్టర్లు యాడికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రిలీజ్ చేయడం జరిగింది. గోడ పోస్టర్లు రిలీజ్ కార్యక్రమానికి తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ మరియు యాడికి మండలం సిపిఐ ప్రధాన కార్యదర్శి జిల్లా మైనార్టీ కార్యవర్గ సభ్యుడు జూటూరు రఫీ,స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్ ,ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 1994 సంవత్సరం నుంచి నేటి వరకు ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటాన్ని చూసి న్యాయదేవత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయపోరాటానికి తీర్పుతో మద్దతు తెలిపినది అనడానికి గడచిన సంవత్సరం 2024 ఆగస్టు ఒకటో తారీకున అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు7 గురితో కూడిన ధర్మారం జస్టిస్ చంద్రచూడ్ ఏబిసిడి వర్గీకరణ కనుకూలమైన తీర్పు ఇచ్చినారు. అయినా కూడా ఏబిసిడి వర్గీకరణ అమలుపరిచే విధానంలో



ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం కమిషన్ పేరుతో కాలయాపన చేస్తున్న తీరుకు మరియు మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కాలయాపన లేకుండా సుప్రీంకోర్టు తీర్పును అమలులోకి తీసుకొని ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు వేల గొంతుకలు మహా ప్రదర్శనకు యాడికి మండలంలోని మాదిగ మరియు మాదిగ ఉపకులాల వారు డప్పు కళాకారులు మరియు మాదిగ ఉద్యోగస్తులు కూడా డప్పులు కొని సంకనేసుకుని హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న డప్పుల మోత మోగించాలి. డప్పుల మోత శబ్దానికి వ్యతిరేక శక్తుల గుండెల్లో రైలు పరిగెత్తాలి కనుక మన మండలం నుంచి రండి కదలి రండి హైదరాబాదుకు అని పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జి కుల్లాయప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు జి.రామాంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు,కోన ఉప్పలపాడు గాంధీ మాదిగ, కమలపాడు వెంకట రమణయ్య మాదిగ, కోనఉప్పలపాడు టైలర్ పుల్లయ్య మాదిగ,వేములపాడు బాలాజీ మాదిగ, పిన్నేపల్లి మారెన్న మాదిగ, పిన్నేపల్లి రాజా మాదిగ, నగరూరు సూరి మాదిగ,కోన ఉప్పలపాడు బాలు మాదిగ,కోన ఉప్పలపాడు వెంకటరాముడు మాదిగ,మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

సూర్య
బుధవారం 05 ఫిబ్రవరి, 2025

# మండలంలో పొలం పులిస్తోంది కార్యక్రమం



**సి.బెళగల్ ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** మండలంలోని కొండాపురం, ముడుమాల గ్రామ రైతుబిడ్డ కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు100% ఈకేవైసి పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు .అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవో హిమబిందు,విహెచ్ఎలు నాగన్న ,నాయక్ ,వెంకటేశ్వర్లు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### అత్యంత వేగంగా తొలగింపులో...

# ఆంతర్యం ఏమిటో...?

**చంద్రబాబు లోకేష్ వద్ద కు ఇంటిలిజెన్స్ రిపోర్ట్ చేరడంతో సర్దుబాటు వ్యూహం, వైఫల్యం..!**

**జిల్లాలోని ఓ మంత్రి ద్వారా అధిష్టానం వద్దకు,ఆగ్రహం లీక్ కావడంతో..రూట్ మార్చిన ఎమ్మెల్యే**

**మొదలైన తొలగింపులు...అర్ధగంటలో ముగింపు పర్వం...!**

**ఇంటిలిజెన్స్ నివేదిక ను మించి సుకుమార్ రెడ్డి పైన తెలుగు తమ్ముళ్ల ఫిర్యాదుల జోరు.**

**ఈ ఫిర్యాదు లతో, రియల్టర్లు కు ఇచ్చిన హామీలపై చేతులెత్తిసిన ఎమ్మెల్యే**

**ఈ భూ బకాసుడైన" పై కూటమి ఎమ్మెల్యే చర్యలు చేపడతారా ...? లేక... మమ... అనిపిస్తారా....?**

**నెల్లూరు ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి అక్రమ లేఔట్ ల పై కావలి ఉన్నత అధికారులు కొరడా ఝులిపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కావలి పట్టణంలో ప్రభుత్వ భూములపై దండయాత్ర చేస్తున్న తరుణంలో ఒక్కసారిగా 26 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో ప్రముఖ రియాల్టర్ సుకుమార్ రెడ్డి లేఅవుట్ వేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ లేఔట్ ను ప్రభుత్వ అధికారులు గుర్తించి ఆక్రములో ఉన్నాయని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ క్రమంలో గత మూడు నెలల నుండి కావలి పట్టణంలోని అక్రమా లేఔట్ లపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కావలి పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డుకి ఆనుకొని ఉన్న సుకుమార్ రెడ్డి లేఅవుట్లు మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ జెసిబి తో అక్రమ లేఔట్ ధ్వంసం చేశారు.. అయితే ఆదివారం ప్రముఖ రియాల్టర్లతో కలిసి మన్నమాల సుకుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పై పలు విమర్శలు దారి తీసిన తరుణంలో నేడు సుకుమార్ రెడ్డి లేఅవుట్లపై కొరడా దులిపించడం లో ఎన్నో మలుపులు దాగి ఉన్నాయని పట్టణంలో చర్చ నడుస్తుంది. మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ రెవెన్యూ సచివాలయ సిబ్బందితో కలిసి ఈ చర్య చేపట్టారు. రెండు నెలల క్రితం పత్రికా ప్రకటన ద్వారా మున్సిపల్ కమిషనర్ అక్రమ లేఔట్ ల పై ప్రకటన ఇచ్చినప్పటి నుండి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి ఎన్నో మంతనాలు చేపట్టారని చర్చ లేకపోలేదు.. నెల్లూరు జిల్లాలోని ఓ మంత్రి ద్వారా అధిష్టానం వద్ద తన గోడును వెల్లవిచ్చుకున్నారని, ఈ వార్త బయటకి పొక్కడంతో ఎక్కడ తనకి చెడ్డపేరు వస్తుందేమోనని కూటమి ఎమ్మెల్యే హుటాహుటిన చర్యలు చేపట్టారట అత్యంత వేగంగా తొలగింపుల్లో ఆంతర్యం ఏమిటో అనే చర్చ కూడా పట్టణంలో నడుస్తుంది. అధిష్టానం లోని చంద్రబాబు లోకేష్ వద్దకు ఇంటలిజెన్స్ రిపోర్ట్ చేరడంతో సర్దుబాటు వ్యూహం చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేయగా. విఫలం చెందడంతో ఈ తొలగింపులకు శ్రీకారం చుట్టారట .ఇంటిలిజెంట్ రిపోర్ట్ కి మించి తెలుగు తమ్ముళ్లు సుకుమార్ రెడ్డి పై ఫిర్యాదులు వెలువెత్తయని పలువురు మాట్లాడుకోవడం విశేషం. దూరంగా ఉన్నవారే కాకుండా చుట్టుపక్కల ఉన్నవారు కూడా ఈ ఫిర్యాదుల్లో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ భూములు ఆక్రమించి లేఔట్లు నిర్మించిన అక్రమాలు అంటూ పట్టణంలో దుమ్మెత్తి పోస్తున్నారు .పంట కాలువలు గుంట పోరంబోకులు భూములను స్వాహా చేసి లేఅవుట్లు వేసి అక్రమ నిర్మాణాలు చేపట్టి రూపాయి రూపాయి పోగేసుకుని స్థలాలు కొనుక్కున్న వారి నోటిలో మట్టి కొట్టినట్టే అయింది.. సాయంత్రం మొదలైన తొలగింపులు అర్ధగంటతో ముగింపు. ఈ ఫిర్యాదులతో రియాక్టర్లకు ఇచ్చిన హామీలపై ఎం కూటమి ఎమ్మెల్యే చేతులెత్తేసినట్టు తెలుస్తుంది ఇదంతా ఒక ఎత్తు అయితే ఇటీవల ప్రముఖ రియాల్డర్లపై చర్యలు తీసుకోరా అనే ఒక ఆగ్రహ జ్వాలలతో మీడియేటర్లు ఉండడం విశేషం. ఈ భూ బకాసురుడు పై చర్యలు కూటమి ఎమ్మెల్యే తీసుకుంటారా... లేక ..మామ అనిపిస్తారా ...అనే చర్చ పట్టణంలో జరుగుతుంది..






# 75 లీటర్ల నాటు సారా స్వాధీనపరచుకున్న ఏఈయస్

**రాజమహేంద్రవరం(సిటీ) ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** తూర్పుగోదావరి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.శివ, ఎం.వినీషా, సీఐ ఏ.సతీష్ ,



ఎస్సై.రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం రాజమహేంద్రవరం రాందాస్ పేటలో ఏరియాలో నాటు సారా విక్రయాలు అమ్మకాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దుప్పాడ ఆదిలక్ష్మి (వారి లక్ష్మి) 75 లీటర్ల నాటు సారాను స్వాధీనపర్చుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరుస్తామని తెలియజేశారు.అలాగే మండలాల్లో ఎవరైనా నాటు సారా, బెల్ట్ షాపులు వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.సారా కాసిన అమ్మిన రవాణా చేసిన ఖచ్చితంగా చర్యలు ఉంటాయని, కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ నూకరాజు, సబ్ ఇన్స్పెక్టర్ అడబాల సతీష్, జి రాజశేఖర్, సిబ్బంది సుబ్బారావు, జనార్ధనరావు, అప్పారావు, ఏసుప్రభు, దీవులు, రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు పెద్దపీట

### మహానంది క్షేత్రంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అసహనం వ్యక్తం చేసిన ఆర్.జె.సి.ఆజాద్ ...క్షేత్ర పరిసరాలలో పారిశుద్ధ్యం పై ఆగ్రహం

### ఆలయం,ఆలయ పరిసరాలు,పడితరం, అన్నదాన సత్రంలను పరిశీలించిన ఆర్.జె.సి.ఆజాద్

**మహానంది ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** మహానంది క్షేత్రంలో జరగబోవు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలనకు స్పెషల్ ఆఫీసర్ గా దేవాదాయ శాఖ రెవెన్యూ జాయింట్ కమిషనర్ ఆజాద్ మంగళవారం నాడు మహానంది ఆలయాన్ని పరిశీలించడం జరిగింది. ముందుగా వీరికి ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాస్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. ఆర్.జె. సి క్షేత్రాన్ని పరిశీలించడంలో భాగంగా ముందుగా ఆలయంలో ముందు భాగంలో ఉన్న కొనేరులలో పాచి,పరిసరాలు అపరిశుభ్రత పై అసహనం వ్యక్తం చేశారు.కొనేరుల వద్ద మహిళా భక్తులు దుస్తులు మార్చుకొనటానికి శుభ్రతతో కూడిన గదులు,పురుషులకు దుస్తులు మార్చుకొనుటకు గదులు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు.అదేవిధంగా ఉచిత దర్శనం బోర్డులు భక్తులకు కనిపించే విధంగా ఉంచాలి అన్నారు. భక్తులు దర్శనానికి వెళ్లే క్యూ లైన్ లలో శుభ్రతను పాటించాలి అన్నారు.లోపలి కొనేరు ల వద్ద లైట్ల కోసం వేసిన దిమ్మెలకు పెయింటింగ్ వేయించాలని అన్నారు. పడితరం లోనికి వెళ్లి





అక్కడ ప్రసాదం నాణ్యతను పరిశీలించి లడ్డు పులిహోర తయారీలో ఎటువంటి నిబంధనలు పాటిస్తున్నారని ఆరా తీశారు.అనంతరం క్షేత్రంలోని అభిషేక మండపం లో దుమ్ము, ధూళి తో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశాడు. విష్ణుగుండం పరిశీలించి అక్కడ పనులు అస్తవ్యస్తంగా ఉండడం చూసి శుభ్రంగా ఉంచాలని అన్నారు.తరువాత అన్నదానం సత్రం పరిశీలించి భక్తులకు వడ్డించే భోజనం నాణ్యత పరిశీలించి, అక్కడ ఉన్న మినరల్ వాటర్ ట్యాంక్ అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ పై భాగంలో పెచ్చులు ఉడి, చీలికలు ఏర్పడడం చూసి అధికారులను మందలించారు. అనంతరం బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని ఆలయ ఈవో కు సూచనలు జారీ చేశారు.

### హలో మాదిగ చలో హైదరాబాదును

# జయప్రదం చేయండి

**లక్ష డప్పుల, వెయ్యి గొంతుకుల సభకు తరలిరండి**


**హొళగుంద ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** హలో మాదిగ చలో హైదరాబాద్ అంటూ లక్ష డప్పుల వెయ్యి గొంతుకలు కలిసి హైదరాబాదులో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల ఏడవ తేదీన చేపట్టనున్న సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక తాసిల్దారు కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మాదిగ సహోదరులు దళిత సంఘాల నాయకులు పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిహెచ్ శేషగిరి మాదిగ, చిదానంద మాదిగ, దేవప్ప మాదిగ ,పకీరప్ప మాదిగ, మల్లికార్జున మాదిగ, కంచప్ప మాదిగ, వెంకటేశ్ మాదిగ తదితరులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు పోరాటం సాధించి వర్గీకరణే ప్రాణంగా భావించిన మందకృష్ణ మాదిగ ఆశయానికి గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరూ తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు మండలంలోని దళిత జాతికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ మాదిగ పల్లి ఈరన్న మహేష్ గోవిందు చిదానంద రమేష్ దేవేంద్ర కృష్ణ ఉలేష్ యోహాన్ శివలింగ ఆంజనేయ మారేశ్ తదితరులు పాల్గొన్నారు.



### వెలిదండ్ల పంప్ హౌస్ల మోటర్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన

# తెదేపా ఇంచార్జ్ బిటెక్ రవి

**లింగాల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** లింగాల మండలంలోని వెలిదండ్ల పంప్ హౌస్ల మోటర్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)నీటి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ10 ఏళ్ళు వైస్సార్, జగన్ తన తండ్రి సిఎం గా పని చేశారు అయిన కూడా పులివెందుల ప్రజల త్రాగునీటి ఎద్దడిని తీర్చలేక పొయ్యారు వైస్ ఫ్యామిలీ వల్ల పులివెందుల ప్రజలకు ప్రయోజనం శూన్యం ఎంపీ అవినాష్ రెడ్డి జూదం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది జూదం ఆడేవాళ్ళను ఆడించే వాళ్ళను ప్రక్కన పెట్టుకొని జూదం గురించి మాట్లాడటం విడ్డురంగా ఉంది.మేము పులివెందులలో జూదం ఆడే క్లబ్ లను కూడా మూయించడం జరిగింది జూదంను పులివెందులలో కట్టడి చేయడం జరిగింది పులివెందులలో ఎక్కడ జూదం లేదు డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు చెప్పినట్లు పులివెందుల ఎమ్మెల్యే మీద అనర్హత వేటు పడటం ఖాయం పులివెందులకు ఉపఎన్నిక వస్తుంది వేసవిని దృష్టిలో ఉంచుకుని పులివెందులలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది అందులో భాగంగానే పులివెందుల నియోజకవర్గంలో అన్ని చెరువులను నింపుతున్నాము నీటి సమస్య ఉన్న చోట్ల మా ప్రభుత్వం బోర్లు వేపించి పులివెందుల ప్రజలకు నీటి సమస్య రాకుండా మా ప్రభుత్వం అన్నివిధాలా ప్రజలకు మంచి చేస్తుంది, అని బీటెక్ రవి అన్నారు.



### జొన్న పంటను పీకి దోచుకొని వెళ్లడానికి

# ప్రయత్నించిన దుండగులు

**దుండగులుపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరిన భూ యజమాని**

**ఆదోని ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, ఆదోని పట్టణంలో జగనన్న కాలనీకి దగ్గర ఉన్న సర్వే నెంబర్ 88/%జు, 89/దీ% రైతు లు డిప్యూటీ చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ సౌత్ సెంట్రల్ రైల్వే నాగరాజు పొలంలో వేసుకున్న జొన్న పంటను పీకి దోచుకొని వెళ్లడానికి వచ్చిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని నాగరాజ్ తెలిపారు. మంగళవారం బాధితుడు మీడియా ముఖంగా మాట్లాడుతూ పొలంలో వేసుకున్న జొన్న పంటను అర్ధరాత్రి నుండే దుండగులు 30 మంది వరకు వచ్చి పంటను పీకి వేసి కట్టలు కట్టి తెల్లవారుజామున 6 గంటలకు ట్రాక్టర్లో వేసుకోవడానికి సిద్ధమవుతున్న సమయంలో రైతు ఈశ్వర్ 30 మంది లేబర్ ను చూడడం జరిగింది. అలాగే పీకి వేసిన పంటను ట్రాక్టర్లో వేసుకోవడానికి సిద్ధమవుతున్న సమయంలో ఎవరు మీరు అని మా పొలంలో ఉన్నారని ప్రశ్నించడంతో ఆయనకు బెదిరింపులు చేయడం జరిగిందని, అక్కడకి వచ్చిన దుండగుల్లో ప్రధానంగా కల్లూపోతుల కొండంద యపమాను గంగాధర్ కుంకునూరు రామకృష్ణ మరియు కోదండపాణి ఉన్నారు అని మాల గంగమ్మ నన్ను నానా దుర్భాషలు ఆడిందని ఈశ్వర్ తెలిపారు. అయితే ఈశ్వర్ ట్రాక్టర్లును లేబర్ ను ఫోన్లో ఫోటోలు తీస్తున్న సమయంలో చూసి ట్రాక్టర్ తీసుకొని లేబర్ ను తీసుకొని పొలం నుండి వెళ్లి పోవడం జరిగింది. ఈ విషయాన్ని నాగరాజుకు తెలపడంతో పొలానికి వచ్చి చూస్తే పంటనంతా తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈశ్వర్ పై ఏదైనా జరిగితే పొలం పంటను దోచుకుని వెళ్ళడానికి వచ్చిన దుండగులే బాధ్యులు, మాకు ప్రాణహాని ఉందని రైల్వే డిప్యూటీ చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ నాగరాజు పేర్కొన్నారు. కావున పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలని, వారి నుండి పంట నష్టాన్ని కట్టించాలని పోలీస్ డిపార్ట్మెంట్ను కోరడం జరిగింది. అలాగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని పోలీసులను రైల్వే డిప్యూటీ చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఈశ్వర్లు కోరడం జరిగింది.



# ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

**రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ**

**ప్యాపిలి ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** ప్యాపిలి మండల పరిధిలోని పెద్ద పూజర్ల గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంగళవారం నాలుగు గడ్డివాములు దగ్ధమయ్యాయి, 80 వేల మేర నష్టం వాటిల్లిందని రైతులు బెస్త కిష్టయ్య ,బెస్త చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు. చిన్న పూజర్ల గ్రామంలో పుల్లాసి దస్తగిరి చేస్తున్న దేవర కార్యక్రమానికి హాజరయ్యేందుకు అటుగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఈ విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకొని రైతులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందించారు. ప్రభుత్వం తరఫున కూడా నష్టపరిహారాన్ని అందించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కోట్ల కుటుంబ అభిమానులు, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.



# అగ్ని బాధిత కుటుంబాలకు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

**ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ**

**ఎటపాక ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** యటపాక మండలంలోని నల్లకుంట గ్రామానికి చెందిన ఉయిక ఇరమయ్య,తెల్లం రాములమ్మ ఇద్దరు ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కలిపోవటంతో కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయి వారి కుటుంబాలు.ఇదే తరహాలో గన్నవరం గ్రామానికి చెందిన కారం రవి ఇల్లు కూడా అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది.ఈ విషయాన్ని గ్రామస్తులు జేకే సి టి ఛైర్మెన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకు వెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి మంగళవారం బాధిత కుటుంబాల వద్దకు నేరుగా వెళ్లి ఒక్కో ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు ఇనుప పైపులు అందజేశారు. ప్రకృతి విపత్తులు వరదలు అగ్ని ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్న నేపథ్యంలో తనకు తోచింది బాధిత కుటుంబాలకు అందిస్తున్నానని ఎవ్వరు కూడా తీర్చలేని నష్టం వాటిల్లందని కాలి బుడిదైపోయిన ఇంటి నిర్మాణం సామాగ్రి తో పాటు నిత్యవసర వంట సామాగ్రి బట్టలు మంచాలు వంటివి కాలిపోవడంతో వారి బాధ వర్ణనాతీతమన్నారు. గ్రామంలో పురుషులు అందరూ మంచి అలవాటులతో కుటుంబాలను పోషించుకోవాలని మద్యం జోలికు పోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, ఎన్ సూర్యనారాయణ చౌదరి, మాజీ ఎంపీటీసీ, కణితి మధు,శివ కనకరాజు సర్పంచ్ గౌరీ దేవి పేట, తెల్లం జంపన్న, కొమరం నాగేశ్వరరావు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



